RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 354 శనివారం 26 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశమే లేదు

- మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు
- తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం మోసం చేస్తే ఊరుకునేది లేదని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు
- ఒక బీసీ మంత్రిగా.. బీసీ బిడ్డగా.. ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే.. తాము ప్రజల్లో ఎండగడతాం
- బీసీ బిల్లును తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టి.. కేంద్రానికి పంపిస్తే.. బీజేపీ దాన్ని ఆపిందని.. ఇది సరైంది కాదన్నారు
- ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చామని మంత్రి కొండా సురేఖ గుర్తుచేశారు



తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం మోసం చేస్తే ఊరుకునేది లేదని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. ఒక బీసీ మంత్రిగా.. బీసీ బిడ్డగా.. ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే.. తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, - మిగతా 2 లో

## తెలంగాణ క్యాబినెట్ భేటీ వాయిదా




తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా పడింది. సచివాలయంలో జరగాల్సిన క్యాబినెట్ భేటీని సోమవారానికి వాయిదా వేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు మంత్రివర్గ సమావేశం జరగాల్సి ఉంది. అయితే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. అదేవిధంగా, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొంటున్న నేపథ్యంలో మంత్రివర్గ సమావేశం వాయిదా వేసినట్లు తెలుస్తోంది. క్యాబినెట్ భేటీని సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు అధికారవర్గాల సమాచారం.

## ఎస్తోనియాతో తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం


- ఇ-గవర్నెన్స్ , హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన 'ఎస్తోనియా' సహకారం
- రెండు రంగాల్లో ఎస్తోనియా దేశం అగ్రగామిగా ఎదగడం అబ్బురపరుస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశంసించారు
- వాణిజ్యం, ఏఐ సాంకేతికతలో కూడా కలిసి పనిచేయాలన్న ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు
- ప్రజా సేవల విభాగాలను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ఇ-గవర్నెన్స్ కీలకమని ఆయన తెలిపారు. 'ఇందులో ఎస్తోనియా తోడ్పాటును కోరుతున్నాం
- ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ లో వంద శాతం ప్రగతి సాధించిన ఎస్తోనియా తమకు సాంకేతిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కోరారు



హైదరాబాద్ : ఇ-గవర్నెన్స్ , హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన 'ఎస్తోనియా' సహకారం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ రెండు రంగాల్లో ఎస్తోనియా దేశం అగ్రగామిగా ఎదగడం అబ్బురపరుస్తోందని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో సచివాలయంలో తనను కలిసిన వాణిజ్య ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వీరిలో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజి, కృత్రిమ మేధ, రోబోటిక్స్, ఆరోగ్యరంగాల ప్రతినిధులున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజల - మిగతా 2 లో

## మూడేళ్లలో మోదీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.295 కోట్లు

- ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు
- ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు
- రాజ్యసభలో కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడి
- 2021 నుంచి 2024 మధ్య కాలంలో మోదీ విదేశీ పర్యటనల కోసం దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు
- ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు
- 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చ




## 2040 నాటికి శాటిలైట్స్ 3 రెట్లు పెంపు



భూ కక్ష్యలో భారత్‌కు ఇప్పుడు ఉన్న ఉపగ్రహాలను 2040 నాటికి 3రెట్లు పెంచనున్నట్లు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ-ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. భారత అంతరిక్ష కార్యక్రమం- విజయాలు, సవాళ్లు, భవిష్యత్ దృక్పదాలపై హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రస్తుతం ఉన్న 55 శాటిలైట్ల సంఖ్యను మరో మూడేళ్లలో భారీగా పెంచనున్నట్లు చెప్పారు. భారతదేశం 2040 నాటికి స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయల విషయంలో ఏ ఇతర అభివృద్ధి చెందిన దేశానికి తీసిపోదని వెల్లడించారు. ఈ ఏడాది 12 రాకెట్ ప్రయోగాలకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. నాసా-ఇస్రో సంయుక్తంగా తయారు చేసిన సింథటిక్ ఎపర్చర్ రాడార్‌ను జులై 30న - మిగతా 2 లో

- 2035 నాటికి అంతరిక్షకేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఇస్రో చీఫ్ నారాయణన్ వెల్లడి
- ప్రస్తుతం ఉన్న 55 శాటిలైట్ల సంఖ్యను మరో మూడేళ్లలో భారీగా పెంచనున్నట్లు చెప్పారు
- భూ కక్ష్యలో భారత్‌కు ఇప్పుడు ఉన్న ఉపగ్రహాలను 2040 నాటికి 3రెట్లు పెంచనున్నట్లు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ-ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు
- భారతదేశం 2040 నాటికి స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయల విషయంలో ఏ ఇతర అభివృద్ధి చెందిన దేశానికి తీసిపోదని వెల్లడించారు
- 2028లో మొదటి మాడ్యూల్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు

## కర్నూల్ జిల్లాలో రక్షణ శాఖ కీలక డ్రోన్ మిసైల్ టెస్ట్


- కర్నూలులోని ఎన్ఓపిఆర్‌లో ప్రతిష్ఠాత్మక పరీక్ష
- డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- 'ఎక్స్' వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- డ్రోన్ నుంచి క్షిపణిని ప్రయోగిస్తున్న ఫొటోను పంచుకున్న మంత్రి
- డీఆర్‌డీవోతో పాటు క్షిపణి తయారీ సంస్థలకు అభినందనలు



డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3 గా - మిగతా 2 లో

## 365 రోజులూ రెడీగా ఉండాలి

- ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది
- 365 రోజులూ, 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని భారత సైన్యానికి సూచన
- పాకిస్థాన్ ఎలాంటి దుస్సహాసానికి ఒడిగట్టినా మన దళాలు అప్రమత్తంగా ఉండాలన్న సీడీఎస్
- ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ అప్‌డేట్‌గా ఉండాలని సూచన
- ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో మాట్లాడిన అనిల్ చౌహాన్
- 50కంటే తక్కువ ఆయుధాలు వాడి శత్రువును చర్చలకు తీసుకువచ్చాం
- మానవరహిత వ్యవస్థలకు వ్యతిరేకంగా మానవులతో కూడిన వ్యవస్థతోనే అధిక ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడ్డారు



ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని, భారత సైన్యం 365 రోజులూ, 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని త్రివిధ దళాధిపతి అనిల్ చౌహాన్ అన్నారు. యుద్ధ రీతులు మారుతున్న నేపథ్యంలో సమాచార, సాంకేతిక పరిజ్ఞానంపై సైనికులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో ఏరోస్పేస్‌పై జరిగిన సెమినార్‌లో పాల్గొన్న ఆయన. సైన్యం ఆయుధాలను నిత్యం అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. యుద్ధంలో రన్నరప్‌లు ఉండరని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూనే ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైనికులు సిద్ధంగా ఉండాలని అనిల్ చౌహాన్ సూచించారు. అందుకు ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణ అని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతున్న - మిగతా 2 లో

## సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం
- కుప్పం ప్రజలకు ఆయన గుడ్ న్యూస్ చెప్పారు
- తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు వివరించారు
- బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు




అమరావతి, జులై 25: తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా IAmAMaragadarsi క్యాప్షన్‌తో పీ4 లోగోను ఆయన - మిగతా 2 లో

### ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రిపై మంత్రి నిమ్మల పొగడ్తల వర్షం

తలకాయలు తీసే నేత అంటూ జగన్ పై ఫైర్

తొలి ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ, అన్న క్యాంటీన్లతో రోజుకు 2.5 లక్షల మందికి భోజనం వంటి పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 26 - 07 - 2025

# సంపాదకీయం

## తాత్కాలిక జీవోలతో బీసీలు మోసపోవద్దు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ప్రతిపాదన - పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ '285ఎ'ను సవరించి, స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం. ఇది ఒకవైపు రాజకీయంగా గర్వపడే ప్రకటనలా కనిపిస్తున్నప్పటికీ, దీని వెనక ఉన్న చరిత్రను, న్యాయపరమైన పరిమితులను, కోర్టు తీర్పులను, గత అనుభవాల్ని బీసీ ప్రజలు, ప్రజాస్వామికవేత్తలు గమనించాల్సిన అవసరం ఉన్నది.2018లో తెరపైకి వచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టంలో సెక్షన్ '285ఎ' అనే విభాగం అసలు లేనే లేదు. ఆ సంవత్సరం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.396 ద్వారా బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించగా, హైకోర్టు విచారణ అనంతరం ఈ జీవోను రద్దు చేసింది. కారణం%-% మొత్తం రిజర్వేషన్లు 50శాతం సీలింగ్‌ను మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు (కృష్ణమూర్తి కేసు, 2010). దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసినా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తర్వాత అప్పీల్‌ను వెనక్కి తీసుకుంది. ఆ పరిస్థితుల్లో బీసీలకు 23శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహించేందుకు ఆర్డినెన్స్ 2/2018ను తీసుకొచ్చింది. కానీ ఆ ఆర్డినెన్సుకు కాలపరిమితి ఆరు నెలలు మాత్రమే. కాబట్టి, ఆర్డినెన్సును శాశ్వతంగా చట్టంగా మార్చే ఉద్దేశంతో యాక్ట్ నెం.4/2019 ద్వారా పంచాయతీరాజ్ చట్టంలో సెక్షన్ '285ఎ'ను చేర్చారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ అదే సెక్షన్‌ను తొలగించి 42శాతం బీసీ రిజర్వేషన్‌ను జీవో ద్వారా అమలుపరచాలన్న నిర్ణయానికి వచ్చింది. అయితే ఇది సాంకేతికంగా సాధ్యమైనప్పటికీ న్యాయపరంగా నిలవదని గత అనుభవాలూ, న్యాయ పరిధిలోని నిపుణుల అభిప్రాయాలూ స్పష్టం చేస్తున్నాయి. పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థలకు 73, 74 సవరణ ద్వారా 1992లో రాజ్యాంగ హోదా కల్పించారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 243డి, 243టి చేర్చారు. మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ, ఎస్టీలకు ఆర్టికల్ 243డి 1, టీ 1 కింద జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించారు. కానీ బీసీలకు ఆర్టికల్ 243డి 6, టీ 6 ప్రకారం రాష్ట్రాలు రిజర్వేషన్ ఇచ్చుకోవచ్చు అని చెప్పి వదిలి వేశారు. అందువల్ల సుప్రీంకోర్టు 2010లో 50శాతం సీలింగ్‌ను విధించింది. మొత్తం రిజర్వేషన్లు (ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి) 50 శాతాన్ని మించకూడదు అని సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా ఉన్నాయి.ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వగా 50శాతంలో మిగిలిన శాతాన్ని బీసీలకు ఇవ్వాలి. డెడికేటెడ్ కమిషన్ పెట్టాం, కులగణన చేశాం, బీసీల రాజకీయ వెనుకబాటుతనంపై ఎంపిరికల్ డాటా సేకరించాం%-% కాబట్టి రిజర్వేషన్లు పెంచితే న్యాయస్థానాలు తప్పు పట్టవని, జీవో ఇస్తే సరిపోతుందని కొందరు వాదిస్తున్నారు. ఈ విషయంలో బిహార్ అనుభవాన్ని గుర్తు చేసుకోవాలి. బిహార్లో నితీష్ కుమార్ గవర్నమెంట్ కూడా 2023లో కులగణన చేసి ఆ రిపోర్టును, కులాలవారీగా జనాభాను పబ్లిష్ చేసి రిజర్వేషన్లు 65శాతానికి పెంచింది. కానీ 50శాతం సీలింగ్ దాటిందనే ఉద్దేశంతో హైకోర్టు ఆ జీవోను కొట్టివేసింది. మళ్లీ మనం అదే ప్రయత్నం తిరిగి చేయడం వృథా ప్రయాస తప్ప మరోటి కాదు. రాజకీయ ప్రయోజనం కోసం ఆర్డినెన్సుల/ జీవోల ఆట ఇది తొలిసారి కాదు. ప్రతి స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా ఆర్డినెన్సు/ జీవో జారీ చేస్తోంది. తర్వాత అది కోర్టులో రద్దవుతోంది. ప్రజల్లో బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్నట్టు చూపించేందుకు దీన్ని వినియోగిస్తున్నారు. ఇది ఓటు బ్యాంక్ రాజకీయాలకు నిదర్శనం. నిజంగా సెక్షన్ '285ఎ'ను సవరించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించినా, అది కేవలం జీవో జారీకి సహాయపడే ఉపాయంగా ఉపయోగ పడుతుంది. కానీ కోర్టుల న్యాయ సమీక్షలో మళ్లీ రద్దయ్యే అవకాశాలే ఎక్కువ. ఇందుకు చట్టపరమైన రక్షణ అవసరం. వాస్తవానికి బీసీలకు న్యాయంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే చట్టం చేసి భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చటం ముఖ్యం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ ఒక బిల్లును, స్థానిక సంస్థల్లో 42శాతం పెంచుతూ ఇంకో బిల్లును గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపింది. తక్షణం ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రిని కలిసి ఈ బిల్లులను ఇప్పుడు ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలలో పాస్ అయ్యేలాగా కృషి చేయాలి. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఆ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పిస్తే ఈ సమస్యకు శాశ్వతంగా ఒక పరిష్కారం లభిస్తుంది.ఇందుకు తమిళనాడు ప్రభుత్వ ఉదాహరణ మన ముందు ఉన్నది. తమిళనాడులో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలలో 69శాతం రిజర్వేషన్లను 1994లో 9వ షెడ్యూల్‌లో చేర్చింది. తెలంగాణ కూడా అదే మార్గాన్ని అనుసరించాలి. పార్లమెంటులో చర్చించి, రాష్ట్రపతి ఆమోదంతో చట్టాన్ని చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. ఇది కేవలం పంచాయతీరాజ్ చట్టానికే కాదు, అన్ని విద్యా ఉద్యోగాలకు కూడా వర్తించే శాశ్వత పరిష్కారం అవుతుంది.9వ షెడ్యూల్లో పెట్టిన చట్టాలను కూడా న్యాయ సమీక్ష చేసే అధికారం మాకు ఉందని 2007లో సుప్రీంకోర్టు ఐఆర్ కోయెల్హో కేసులో అభిప్రాయపడింది. కేశవానంద భారతి కేసు అనగా 1973 నుంచి 9వ షెడ్యూల్లో చేర్చిన ఏ చట్టం అయినా అది రాజ్యాంగం మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా ఉంటే సమీక్షించే అధికారం తమకు గలదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అదే విధంగా జనహిత వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో (2022) ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకం కావు అని అభిప్రాయపడింది. కాబట్టి 9వ షెడ్యూల్లో చేర్చితే న్యాయ సమీక్ష చేసినా తప్పించుకోగలం. అదే విధంగా 9 షెడ్యూల్లో ఇప్పటివరకు సుమారు 284 చట్టాలు చేర్చారు. ఏ ఒక్క చట్టాన్ని కూడా సుప్రీంకోర్టు ఇప్పటివరకు రద్దు చేయలేదు. కావున తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడమే మనకు రక్షణ.జీవో జారీ చేసి తక్షణమే ఎలక్షన్ నోటిఫికేషన్‌కు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఒక్కసారి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినట్లయితే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవు అనే వాదన కూడా తెరపైకి తీసుకొచ్చారు. కానీ ఇది వాస్తవం కాదు. మహారాష్ట్రలో 2018, 2020లో జరిగిన ఎన్నికల్ని 2021లో సుప్రీంకోర్టు 'వికాస్ కిషన్‌రావు గవాలి కేసు' కారరణంగా ఐదు జిల్లాలలో కొట్టివేయడమే కాకుండా డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ లేదనే ఉద్దేశంతో బీసీలకు రిజర్వేషన్ కూడా ఇవ్వకుండా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో బీసీ ప్రజలు మళ్లీ మోసపోకూడదు. తాత్కాలిక జీవోలు, ఆర్డినెన్సుల మీద ఆశలు పెట్టుకోవద్దు. రాజకీయాల కోసం బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నాలను గమనించాలి. బీసీ హక్కులు, న్యాయబద్ధ రిజర్వేషన్ల కోసం ఊహలపై కాదుబీ రాజ్యాంగ పరిధిలో పోరాటం చేయాలి.

## కర్నూల్ జిల్లాలో రక్షణ శాఖ కీలక డ్రోన్ మిసైల్ టెస్ట్

**మొదటిపేజీ తరువాయి** - వ్యవహరిస్తున్నారు. ఈ క్షిపణిని తయారుచేసిన రక్షణ శాఖ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీవో)తో పాటు ఇందుకు సాయం చేసిన ఎంఎస్ఎంఈ, స్టార్టప్ లను మంత్రి అభినందించారు. సంక్లిష్టమైన టెక్నాలజీని అర్థం చేసుకోవడంతోపాటు.. ఉత్పత్తి చేయగలిగే సత్తా భారత్‌కు ఉందని ఈ పరీక్ష నిరూపించిందన్నారు.డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్ఎంఈలు, స్టార్టప్స్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. సంక్లిష్టమైన సాంకేతికతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3గా వ్యవహరిస్తున్నారు. అయితే, దీని సాంకేతిక వివరాలను వెల్లడించలేదు. గతంలో డీఆర్డీవో పత్రాలు, బహిరంగ సమాచారం ప్రకారం గతంలో పరీక్షించిన యూఎల్‌పీజీఎం-వీ2 వేదికపైనే దీనిని అభివృద్ధి చేశారు.ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలో డీఆర్‌డీవోకు చెందిన ఎన్ఓఏఆర్ పరీక్ష కేంద్రంలో ఈ పరీక్ష నిర్వహించారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించారు. దాదాపు 2,200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో డీఆర్‌డీవో అధీనంలో ఉన్న అత్యాధునిక ఎలక్ట్రానిక్ వార్ఫేర్ రేంజ్ ను 2016-17లో ప్రారంభించారు. ఇక్కడ జరుగుతున్న ప్రయోగాలతో భారత్ డ్రోన్ యుద్ధతంత్రంలో ముందంజ వేస్తోంది.



## మూడేళ్లలో మోదీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.295 కోట్లు



**మొదటిపేజీ తరువాయి** -

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు.2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

## ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి** - నాయకుడంటే ప్రజల తలరాతలు మార్చే చంద్రబాబులా ఉండాలి కానీ తలకాయలు తీసేలా ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. తిరుపతి నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై పొగడ్తల వర్షం కురిపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై మంత్రి నిమ్మల మండిపడ్డారు. తలకాయలు అయినా, మామిడి కాయలు అయినా తొక్కించుకుంటూ పోతున్నాడని ఆరోపించారు. ప్రజల తలకాయలు తీసే నేత జగన్ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఏపీలో మళ్లీ జగన్ అధికారంలోకి రాడనే భరోసా ఇవ్వాలని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారని చెప్పారు. పారిశ్రామికవేత్తలను జగన్ అంతలా భయపెట్టాడని ఆరోపించారు.

**స్వల్పకాలంలోనే మంచి ప్రభుత్వమని పేరు..**

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలతో స్వల్ప కాలంలోనే మంచి ప్రభుత్వమనే పేరు తెచ్చుకున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. తొలి ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ, అన్న క్యాంటీన్లతో రోజుకు 2.5 లక్షల మందికి భోజనం వంటి పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాయలసీమలో ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు చూసినా గుర్తొచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులేనని చెప్పారు. వైసీపీ నేతలు తమ కక్షలు తీర్చుకోవడానికి, ప్రజలను వేధించడానికే మళ్లీ అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారని మంత్రి నిమ్మల ఆరోపించారు.




## ఎస్తోనియా తో తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం



**మొదటిపేజీ తరువాయి** - ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ లో ఇంకా ప్రథమ దశలోనే ఉందని, వంద శాతం ప్రగతి సాధించిన ఎస్తోనియా తమకు సాంకేతిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కోరారు.వాణిజ్యం, ఏఐ సాంకేతికతలో కూడా కలిసి పనిచేయాలన్న ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు. ప్రజా సేవల విభాగాలను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ఇ-గవర్నెన్స్ కీలకమని ఆయన తెలిపారు. 'ఇందులో ఎస్తోనియా తోడ్పాటును కోరుతున్నాం. సైబర్ సెక్యూరిటీలో కూడా పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణాలో గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు. ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో హైదరాబాద్ లో తయారైన డ్రోన్లు తమ శత్రుదేశానికి భారీ నష్టం కలిగించాయన్నారు. భవిష్యత్ యుద్ధాలు డ్రోన్లు, సైబర్ దాడులతోనే జరుగుతాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తిలో ముందున్నామన్నారు.ఈ రంగాల్లో కూడా కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలన్నారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ చేసిన అభ్యర్థనకు శ్రీధర్ బాబు స్పందించారు. తమ ప్రభుత్వ అధికారుల బృందం వస్తుందని, విద్య, ఇ గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్ లో పరస్పరం సహకరించుకునే విషయంపై చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీ సేవ) కార్పోరేషన్ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## 365 రోజులూ రెడీగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి** - నేపథ్యంలో భారత సైన్యం 365 రోజులూ, 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మరోవైపు ఆపరేషన్ సిందూర్‌పై భారత వాయుసేన వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. 50కంటే తక్కువ ఆయుధాలు వాడి శత్రువును చర్చలకు తీసుకురావచ్చని ఆపరేషన్ సిందూర్? నిరూపించిందని అన్నారు. దీనిపై మరింత అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. "ఖర్చు- ప్రయోజనం గురించి ముఖ్యంగా వాయుసేన పైన చర్చించాం. ఇందుకు ఆపరేషన్ సిందూర్ కంటే గొప్ప ఉదాహరణ లేదు. 50 ఆయుధాల కంటే తక్కువగా వాడి శత్రువును చర్చలకు తీసుకురావచ్చు. ఇది అధ్యయనం చేయాల్సిన విషయం అని నేను అనుకుంటున్నాను. దీనిని తరువాత ఖచ్చితంగా అధ్యయనం చేస్తారని భావిస్తున్నాను." అని నర్మదేశ్వర్ తివారీ అన్నారు. మానవరహిత వ్యవస్థలకు వ్యతిరేకంగా మానవులతో కూడిన వ్యవస్థతోనే అధిక ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడ్డారు.పహల్గాంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు చేసిన దాడిలో 26 మంది పర్యటకులు మృతిచెందారు. దీంతో ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్, పాక్‌తో పాటు పీఓకేల్లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసి వాటిని నేలమట్టం చేసింది. అనంతరం భారత్, పాక్ మధ్య ఘర్షణలు చెలరేగాయి. చివరికి భారత్ దెబ్బకు పాక్ తోక ముడిచి, సంధికి వచ్చింది.

## సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి** - ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆ క్రమంలో పీ4లో మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

## 2040 నాటికి శాటిలైట్స్ 3 రెట్లు పెంపు



జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 16 ద్వారా ప్రయోగించనున్నట్టు పేర్కొన్నారు. సొంత అంతరిక్ష కేంద్రం నిర్మించుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నమని నారాయణన్ తెలిపారు. 2035 నాటికి అంతరిక్షకేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపిన ఆయన 2028లో మొదటి మాడ్యూల్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు.

## వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశమే లేదు



**మొదటిపేజీ తరువాయి** - వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టి.. కేంద్రానికి పంపిస్తే.. బీజేపీ దాన్ని ఆపిందని.. ఇది సరైంది కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు.అయితే, దాన్ని ఒప్పుకుంటారా లేదో రాష్ట్ర ప్రజలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయకుడైనా.. ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చామని గుర్తుచేశారు. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివరించారు.సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ.. ఖర్గే, రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తుచేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక, బీఆర్ఎస్ బీసీ కులగణనలో అసలే పాల్గొనలేదని.. వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాలని.. సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆ రెండు పార్టీల నేతలకు సూచించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 26 - 07 - 2025

# స్వర్ణ గిరిలో శ్రావణ శోభ

## విశేష కుంకుమార్చన లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు సతీ సమేతంగా పాల్గొన్నారు.



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 25 :** స్వర్ణ గిరిలో శ్రావణ మాసం శోభ సంతరించుకుంది. పురస్కరించుకొని సకలైశ్వర్య ప్రదాయిని ,పద్మావతి అమ్మవారికి నిత్య అర్చనలు నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు సతీ సమేతంగా పాల్గొని విశేష కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని పట్టు చీర దివ్యాభరణముల తో పుష్ప మాలికలు అలంకరించి అష్ట లక్ష్మీ మండపంలో కొలువు దీర్చారు. ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి అవమానం నిర్వహించారు. నిత్య కళ్యాణ మహోత్సవం అర్చక స్వాములు స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, నవరత్న ఖచిత స్వర్ణభరణలతో. పరిమళ భరిత పుష్పమాలతో అలంకరించి ,అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని భక్త జనుల కన్నుల పండగగా నిర్వహించారు.

# వ్యవసాయ పద్ధతులపై అనుభవ పరిజ్ఞానం కలిగి ఉండాలి



**ముధోల్: జూలై 25 (తెలంగాణ సేన న్యూస్) :** వ్యవసాయ పద్ధతుల్లో విద్యా ర్థులకు అనుభవ పరిజ్ఞానం క లిగి ఉండాలని ముధోల్ వ్యవ సాయ పరిశోధన స్థానం శాస్త్ర వేత్త డాక్టర్ కార్తీక్ అన్నారు. శు క్రవారం మండలంలోని బ్రహ్మన్ గావ్ గ్రామంలో జగిత్యాల జిల్లా వ్యవసాయ కళాశాల విద్యార్థు లచే పిఆర్ఏ(పార్టీ సిపేటరి రూ రల్ అప్రైసెల్) కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో గ్రామ అభివృద్ధి, వనరుల స్థితిగతులు, వ్యవసాయ పద్ధ తులు, గ్రామస్తుల జీవన విధా నాల పైన ఉన్న లోపాలపై అ ధ్యాయాలు చేశారు. దీంతో వి ద్యార్థులు, గ్రామస్తులు సోషి యో ఎకనామిక్ మ్యాపింగ్, వలయ చార్ట్, సీజనల్ క్యా లెండర్, టైం లైన్ వంటి పద్ధతు ల ద్వారా పంట తీరుపై ప్రాము ఖ్యమైన అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సాయి ప్రసాద్, రైతులు రాంరెడ్డి,సాయి, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు

# లేగ దూడకు ఆలయ కమిటీ సభ్యుల అంత్యక్రియలు



**ముధోల్:, జూలై 25 (తెలంగాణ సేన న్యూ స్) :** బాసర - భైంసా జాతీయ రహ దారిపై ధర్మాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు లేగ దూడ కు ఢీకొనడం తో అక్కడికక్కడే మృతి చెం దింది. శు క్రవారం ద క్షిణముఖి హనుమాన్ ఆలయ ఆధ్వర్యం లో హిందూ సాంప్రదాయ బ ద్ధంగా లేగ దూడకు అంత్యక్రి యలను నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణముఖి హను మాన్ ఆలయానికి లేగ దూడ ను వదలడంతో ప్రతిరోజు గ్రా మస్తులు పూజలను చేసే వా రు. లేక దూడ కు బస్సు ఢీ కొని మృతి చెందడంతో గ్రామ స్తులు కన్నీటి పర్యంతమయ్యా రు. ఈ అంత్య క్రియల్లో దక్షిణ ముఖి హనుమాన్ ఆలయ క మిటీ సభ్యులు పోతన్న యాద వ్, తొట్లోల్ల శంకర్, జంబుల రవి యాదవ్, సాయి ప్రసాద్, బాబన్న,పెద్దన్న,గంగారం,మోహన్ దేవున్న,మేకల సాయి,చందు సింగ్ తోపాటు తదితరులున్నారు

# కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

## స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**తెలంగాణ సేన, హుజురాబాద్ ప్రతినిధి, జూలై 25:** హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గారు సీఎం రేవంత్ రెడ్డి పైన చేసిన అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకొని సీఎం కి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మీ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన చేసి ప్రతి ఎమ్మెల్యే, మంత్రుల ఫోన్లు ట్రాపింగ్ చేసిన నీచ నికృష్టమైన ప్రభుత్వం మీది ప్రజా ప్రభుత్వం పై ఎప్పుడు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని రాష్ట్ర మంత్రులు ఓబీసీ సమావేశాలకు ఢిల్లీకి వెళ్లిన సందర్భాన్ని ఆసరాగా చేసుకొని మాట్లాడడం సరికాదని అన్నారు. లేనియెడల హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగడుగునా నిన్ను అడ్డుకొని నియోజకవర్గంలో తిరగనీయమని హెచ్చరిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రస్థాయి బి ఆర్ ఎస్ వి సదస్సు

## మల్లాపూర్ వి ఎన్ ఆర్ గార్డెన్ లో జరుగు కార్యక్రమం జయప్రదం చేయండి



### జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జూలై 25 :** బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ముఖ్య కార్యకర్తల సదస్సును జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జెక్కి నగేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో జరుగు రాష్ట్రస్థాయి సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పై పోరాటం చేస్తామని, విద్యారంగ పై భవిష్యత్ కార్యాచరణ రూపొందించ నునట్లు తెలిపారు. సదస్సుకు విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

# అంబేద్కర్ విగ్రహం ముందు సామాజిక కార్యకర్త కొడారి జన్మదిన వేడుకలు

## సామాజిక రుగ్మతలు రూపుమాపాలి వెంకటేష్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 25:** సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ జన్మదిన వేడుకలు అంబేద్కర్ విగ్రహం ముందు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు . సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, సామాజిక రుగ్మతలను రూపు మాపాలి అనేది తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ, ఎన్ పి ఆర్డీ జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, టాప్రా జిల్లా అధ్యక్షులు పోలి శంకర్ రెడ్డి, కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, నాయకులు దయ్యాలు బాల్ నర్సయ్య, మచ్చ ఉపేందర్, జాగిల్లపురం అయిలయ్య , తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరం లో మానవత్వాన్ని చాటుకున్న పుల్లూరు ఉమేష్

## రక్తదానం తో పాపకు ప్రాణాపాయం తప్పింది అభినందించిన మిత్రులు



**సిద్దిపేట తెలంగాణ ,సేన న్యూస్ ,జూలై 25 :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారికి బ్లడ్ అత్యవసరం కావడంతో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ రక్త దానం చేశారు. కోహెడ మండలానికి చెందిన పాప రక్తం అత్యవసరంగా డాక్టర్ లు తెలపడంతో కుటుంబీకులు పలువురికి సమాచారం అందించగా ,తన మిత్రుడు ఫోన్ కు స్పందించి జిల్లా ఆసుపత్రికి చేరుకొని రక్త దానం చేసి ఉమేష్ మానవత్వాన్ని చాటుకున్నాడు .ఈ సందర్భంగా అతని మిత్రులు పలువురు అభినందించారు.

# జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం

## ప్రతి సంవత్సరం జూలై నెలలో నాల్గవ ఆదివారం

**తెలంగాణ సేన:** తల్లిందండ్రులు తమ పిల్లలపై చూయించే ప్రేమ ఆప్యాయతలు, వాళ్ళ పెంపకం, బాధ్యత పట్ల చేసే నిస్వార్థమైన సేవలను, త్యాగాలను మననం చేసుకోవడం, గౌరవించడం, ప్రతిసంవత్సరం జులై లో వచ్చే నాల్గవ ఆదివారాని పండుగలా జరుపుకుంటారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర అద్భుతం, వాళ్ళు చేసే త్యాగాలు వెలకట్టలేనివి. నేటి యువతరం వాళ్ళ తల్లిదండ్రులు పడే కష్టాలను అర్థం చేసుకొని, బాధ్యతగా మసులుకోవడమే వాళ్ళ తల్లిదండ్రులకు ఇచ్చే అద్భుతమైన బహుమానం.తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసే త్యాగాలకు, చూపించే ప్రేమకు, సంరక్షణకు గుర్తుగా ఈ రోజును జరుపుకుంటారు. పిల్లలు తమ తల్లిదండ్రుల పెంపకం పట్ల కృతజ్ఞతను, ప్రేమను వ్యక్తపరుస్తూ, గౌరవం ఇచ్చే ఒక్కరోజే వాళ్ళ ఆశలకు అతిపెద్ద ఉతేజాన్ని కలిగిస్తుంది. తల్లిదండ్రులు పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారు, చాలా మంది పిల్లల జీవితాల్లో ఇంకా అతి ముఖ్యమైన వ్యక్తులు వారి తల్లిదండ్రులే అవుతారు. సాధారణ సమాజంలోకి ప్రవేశించడం కోసం మీరు వెచ్చించిన సమయం, కృషి, ప్రేమకు కృతజ్ఞత తెలియజేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నది. యువతరం తెలుసుకోవలసిన ఈ రోజు జ్ఞాపకం పెట్టుకొని ఆలోచిస్తే, తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలు, కష్టాలు కళ్ళముందు కదలాడుతాయి. ఇది మీ రక్త తల్లిదండ్రులైనా, లేదా మీ జీవితంలో వారు పోషించిన పాత్ర కారణంగా మీరు మీ తల్లిదండ్రులుగా భావించే వారైనా, అది పట్టింపు లేదు. మీ జీవితాంతం మీకు అండగా నిలిచారని, మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకున్నారని మరియు మీరు ఈ రోజు ఉన్న వ్యక్తిగా మారడానికి మీకు సహాయం చేశారని మీరు నమ్మే వ్యక్తి ఇదే. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం అంటే ఇదే, మరియు ప్రపంచవ్యాప్తంగా తల్లిదండ్రులు చేసే ప్రతిదాన్ని గుర్తించడానికి ఇది అందరికి సరైన అవకాశాన్ని అందిస్తుంది. మీ సమయంలో చిన్న మార్పులతో జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని జరుపుకోవడానికి మీ తల్లిదండ్రులతో కొంత సమయం గడపడంలాంటి మెరుగైన మార్గం ఎంచుకోండి.

మీరు కలిసి భోజనం చేయడానికి బయటకు వెళ్లవచ్చు లేదా మీరందరూ ఆనందించే ఒక కార్యకలాపాన్ని చేయడానికి కొంత సమయం గడపండి. . బహుశా మీరు చిన్నప్పుడు మీరందరూ ఆనందించిన సమయాన్ని మీరు కూడా చేయవచ్చు? జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని ప్రత్యేక రోజుగా మార్చడానికి మీరు ఇబ్బంది పడుతూ డబ్బు ఖర్చు చేయనవసరం లేదు.

మీరు మీ తల్లిదండ్రులతో కొంత సమయం గడపాలి మరియు మీరు వారిని ఎంతగా అభినందిస్తున్నారో వారు గ్రహించేలా చేసుకోవడం. తల్లిదండ్రులైనా వాళ్ళు కూడా వారి తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలి, అది వాళ్ళ పిలల్లకు మార్గదర్శనం అవుతుంది.

వృద్దులుగా మారిన తల్లిదండ్రులకు ప్రతి రోజు తల్లిందండ్రుల దినోత్సవంగా ఉన్నప్పుడే నిజమైన పండుగ వచ్చినట్టు అవుతుంది ఆ వృద్ధ తల్లిదండ్రులకు. మంచిమార్పు కోరుకోవాలి తల్లిదండ్రులు, వాళ్ళ పిల్లలకు ఆదర్శం అవుతుంది. ఆదర్శమైన పరిణితి కలిగి ఉండడడమే తల్లిదండ్రులకు అందించే అద్భుతమైన బహుమానం అవుతుంది. అన్ని విద్యాసంస్థలలో చేరే ప్రతి విద్యార్థికి వారి తల్లిదండ్రులు పడే కష్టాలను, మనస్సులో దాచుకునే బాధలను విద్యాసంస్థలు విద్యార్థులకు తెలియజేయగలిగితే అద్భుతమైన నవయువతరం తయారవుతుంది.

# సామాజిక న్యాయం నూతన ప్రజాస్వామిక విప్లవం

## ఆశయ సాధన లో అమరులు కామ్రేడ్ రాజారావు

## నాలుగవ వర్ధంతి సభలో ఘనంగా నివాళులర్పించిన

## అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్లెపు అడవయ్య, బేజాడి కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 25 :** నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకు క్రియాశీలక పాత్రను పోషించిన, కామ్రేడ్ రాజారావు ఆశయ సాధనలో అమరులు అయ్యారని, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్లెపు అడవయ్య ,బేజాడి కుమారు లు శ్లాఘించారు. శుక్రవారం ఆలేరు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో 4 వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ రాజారావు (చాగంటి అంజన్న)చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పీడిత ప్రజల విముక్తి కోసం ,సొంత ఊరు (యాదగిరిగుట్ట మండలం సైదాపురం )వదిలి పార్టీ ఆదేశానుసారం తూర్పుగోదావరి జిల్లాలో విప్లవోద్యమానికి అంకితమై పోరాటాలు నడిపిన విప్లవ నాయకుడు అని కొనియాడారు. దేశ ప్రజలందరూ సమానత్వం తో జీవించాలని , పని ,కూడు గూడు ఉండాలని , అంతిమంగా మనిషిని మనిషి దోచుకునే విధానం అంతం కావాలని, కొంత మందికే ఉపయోగ పడుతున్న అసమానతల తో కూడుకున్న దోపిడీ సమాజాన్ని కూల దోసి, సమతా మమతల సమానత్వం తో సామాజిక న్యాయం అందించేందుకు పోరాడి అనారోగ్యంతో అమరులు అయ్యారని విప్లవ జోహార్లు అర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర దోపిడి పాలక వర్గ పార్టీలు, ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించకుండా, ప్రజలను ఆకర్షించేందుకు ప్రచార ఆర్భాటాలు చేస్తూ, తప్పుదోవ పట్టించేందుకు తాపత్రయ పడుతూ ,ప్రజా వ్యతిరేక విధానాలను యదేచ్చగా కొనసాగిస్తున్నారని విమర్శిం చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు నమ్మిన బంటు గా వ్యవహరిస్తూ, దేశ సంపదను దోచి పెడుతున్నారని, ధ్వజమెత్తారు. విధానాలను వ్యతిరేకిస్తున్న ఆదివాసీలను, మావోయిస్టులను, ప్రజలను కాల్చి చంపు తున్నారని ఆరోపించారు.కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా నాయకులు పంజాల మురళి, మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి , గడ్డం మంకయ్య, సుంచు రాములు, ఇక్కిరి బీరయ్య, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పల్లెల్లో పర్యటించాలి

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ప్రజలను అప్రమత్తం

## గ్రామాలలో ఫివర్ సర్వే చేపట్టాలి

## క్రిమి కీటకాలు విషపు పురుగులు సంచరించ కుండా గ్రామాలను చెత్తాచెదారం లేకుండా

## రోజువారి పనుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సీతక్క

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 25 :** ప్రభుత్వ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో క్షేత్రస్థాయిలో మారుమూల పల్లెల్లో పర్యటించాలని రాష్ట్ర మంత్రి సీతక్క (దానసరి అనసూయ) ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన లతో జిల్లా కలెక్టర్ లతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల ప్రభావంతో పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలను, అందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరాలను ఆరా తీసి పలు సలహా సూచనలు చేశారు. వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ,సంయుక్తంగా గ్రామాలలో పర్యటించి ఫీవర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు పారిశుధ్యం పై నిరంతరం దృష్టి కేంద్రీకరించి, శానిటేషన్ మెరుగు పరచాలన్నారు. కాలువలు డ్రైనేజీలు ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ను వెంటనే తొలగించాలని, వీలుకాని ప్రదేశాలలో మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు .జ్వరాలు రాకుండా, దోమల లార్వా నిరోధించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వర్షపు నీరు , గ్రామపంచాయతీ సరఫరా చేసిన నీరు, కాల్వల మీరు నిల్వ ఉంచ రాదని తెలిపారు. నిలువ చేసుకున్న వాటిపై మూతలు పెట్టి భద్ర పరచుకోవాలన్నారు. డ్రైడే చేపట్టి ,కొబ్బరి బోండాలు, పాడైన కూలర్లు, పాత టైర్లు, తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అపరిశుభ్రత ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ తో శు భ్రపరచాలన్నారు. గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు .మురుగు కాలువలో దోమలు పెరగకుండా స్ప్రే చేయాలన్నారు.త్రాగునీటి సరఫరా లో పైపులైన్ల లీకేజీల ను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచి ,త్రాగునీటికి క్లోరినేషన్ చేపట్టాలని సూచించారు .పనుల వివరాలను ప్రతిరోజు రిజిస్టర్. లో నమోదు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు వర్షాలు కురుస్తు న్నందున విష పురుగులు క్రిమి కీటకాలు సంచ రించకుండా, చెత్తాచెదారం తొలగింప జేస్తూ, గ్రామాలను పరిశు భ్రంగా ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు ,జెడ్ పి సీఈవో శోభారాణి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి ,సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను రద్దు చేయాలి

## భారత కార్మిక సంఘాల,సమాఖ్య డిమాండ్




**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన జూలై 25 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముఖ్య,కార్యకర్తల సమావేశం ఈరోజు మహబూబాబాద్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆఫిసు లో జరిగింది.ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మదార్ పాల్గొని మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు, మరియు స్థాపనల,చట్టం, 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గం:ల పని దినాన్ని 10 గం:లకు పెంచుతూ జులై 5న జి.వో. 282 విడుదల చేసి, 10 గం:ల పని దినాన్ని చట్టబద్దం చేసింది. ఈ జి.వో పెట్టుబడిదారులు, కార్పోరేట్ల సంస్థల, ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడింది. ఈ జీ.వో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారనీ ఆయన అన్నారు.ఈ జీ.వోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 గం:ల నుండి 10గం:లకు పెంచింది. ప్రపంచంలో వేలాది మంది కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8గంటల పని దినాన్ని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10గంటల పెంచింది.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు దేశంలోని కార్మిక సంఘాలు జాయింటుగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం జి.వో 282ను తీసుకు రావడం చాలా దుర్మార్గమైన దని అన్నారు. ఈ జీ.వో పెట్టుబడి దారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదనీ అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ఉవ్విళ్ళురుతున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్ లలో ప్రతిపాధించిన 10 గంటల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో.282 రూపంలో ముందుకు తీసుకరావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. జులై 9 దేశ వ్యాపిత సమ్మెకు సన్నద్ధం, అవుతన్న తరుణంలో తెలంగాణ,రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా తెలంగాణా రాష్ట్ర, కాంగ్రెస్ ,ప్రభుత్వం జీ.వో నెం.282 తీసుకువచ్చి 8 గంటల పని 10 గంటలకు పెంచడం సరైంది కాదని వెంటనే జీ.వో నెం.282 ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఇంకా ఈ కార్యక్రమంలో, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి .తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సట్ల, యకయ్య. నేరల్ల, బలరాం. నాయకులు ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చండూరు, తెలంగాణ సేన:** చండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు చండూరు మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు చౌరస్తాలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తారక రాముడు తండ్రికి తగ్గ తనయుడు, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు. ఉద్యోగ, ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా నిలపడంలో విశేష కృషి చేసిన నాయకుడు, రాబోయే రోజుల్లో బంగారు తెలంగాణ మార్గదర్శకులు యువతకు ఆదర్శప్రాయుడు యంగ్ డైనమిక్ లీడర్ కేటీఆర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న,అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ ,యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, మాజీ కౌన్సిలర్లు అనపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, గుండమల్ల శ్రీనివాస్, తేలుకుంట్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల జానయ్య, మాధగౌని వెంకటేశం, గాలెంక రాంబాబు, జక్కలి రవీందర్, ఈరిగి రామకృష్ణ, చొప్పరి దశరథ, కంబాలపల్లి వెంకన్న, బోయపల్లి రమేష్, బోడ శ్రీకాంత్, ఈడుకోజు నాగరాజు, ఈరిగి రామన్న, చిలువేరు నరేష్, నెల్లూరు శీను, బేరిచంద్రయ్య, హరినాధరావు, పనస లింగస్వామి, పున్న సైదులు, రాపోలు జగదీష్, మహమ్మద్ గౌస్ బాయ్, ఎండి అజీమ్, యాదగిరి, వీరమల్ల స్వామి, దొంతగోని వెంకటేష్, గురిజ నాగరాజు జోరిగల వెంకన్న, గణేష్, శ్రవణ్, వినోద్, అహ్మద్, భూతరాజు గిరి, లోకేష్, అంజనాచారి, ఉపేందర్ రావు,పవన్ సాయి, కురుపాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**ముధోల్:జూలై 25:తెలంగాణ సేన న్యూస్** : ముధోల్:అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని రైతువేదికలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఇట్టి కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్,జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కళ ప్రజాప్రభుత్వంలో నెరవేరిందని పేర్కొన్నారు.రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం జరిగే ప్రక్రియని అర్హులైన వారు ఆందోళనకు గురి కావొద్దన్నారు. నిర్మల్ జిల్లాలో మూడు నియోజక వర్గాలు ఉండగా ముధోల్ నియోజకవర్గానికి అత్యధిక రేషన్ కార్డులు మంజూరయ్యాయి అందుకు గాను స్థానిక ఎమ్మెల్యేకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.గతంలో కాకుండా ఇప్పుడున్న ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ తో లబ్ధిదారుల రేషన్ కార్డు డిమాండ్ మరింత పెరిగిందన్నారు .అదేవిధంగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని ఆకాంక్షించారు. తదనంతరం బీజేపీ నాయకులు మూడు నెలల రేషన్ సరుకులను ఒకే దఫాలో అందించినందుకు ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీలత,ఎంపిడిఓ శివకుమార్,మహిళా సంఘాల సభ్యులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ మార్కెటింగ్ నియంత్రణలో సర్కారు విఫలం!

## ఖరీఫ్ సీజన్లో సరిపడా ఎరువులు

## అందక రైతాంగం ఎదురుచూపు



**తెలంగాణసేన** : యూరియా బ్లాక్ మార్కెటింగ్ ను అడ్డుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాచమోని నాగభూషణ్ (కన్వీనర్), మెంతెన సంజీవరావు (కో కన్వీనర్) అన్నారు. ఈ సందర్భంగా వారు మూట్లాడుతూ ఎరువుల డీలర్ల పై సరైన పర్యవేక్షణ లేకుండా పోయింది. యూరియా సరఫరా వ్యవస్థ పై వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం, మరియు ఫెర్టిలైజర్ షాపులతో కొందరు కాంగ్రెస్ నేతలు కుమ్మక్కుకావడం వల్లనే యూరియా కృత్రిమ కొరత తలెత్తుతుంది. రాష్ట్రంలోని ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన పరిస్థితి నెలకొని ఉంది.రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో యూరియా కృత్రిమ కొరత తలెత్తుటకు అనేక కారణాలు ఉన్నాయి. సింగిల్ విండో లు నిధులు లేవన్న సాకుతో తమకు కేటాయించిన దానికి అనుగుణంగా యూరియా, డి ఎ పి తదితర ఎరువులను తెప్పించుకోలేకపోతున్నాయి. వ్యవసాయ శాఖ రైతుల అవసరం మేరకు నెలవారీగా యూరియాను దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుత వర్షాకాలానికి కేంద్రం నుండి 12 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు రికార్డు లు ఉన్నాయి. మరి కొరత ఎందుకు వస్తుందో వారే చెప్పాలి. దీనికి తోడు సొసైటీలో ఆగ్రో రైతు సేవ కేంద్రాలు కేటాయించిన స్థాయిలో యూరియాను తెప్పించటం లేదు అనే వాస్తవం ఉన్నది. యూరియా కోసం ముందే నగదును డిడి ల రూపంలో చెల్లించుకోకుండా తమ వద్ద నగదు నిల్వలేదని సాగు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్లో ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉన్నప్పటికీ ధర అధికంగా ఉండడంతో సింగిల్ విండో తో తక్కువగా లభ్యం అవుతుండడంతో ఇక్కడ కొనుగోలు చేసేందుకు రైతాంగం ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు ఎరువుల దుకాణాలకు ,సొసైటీ, ఆగ్రో సేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఈ తరుణంలోనే కొందరు ప్రైవేట్ డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. వరి పంటకు మెజార్టీ రైతులు డీఏపీ, యూరియా వినియోగిస్తారు. మార్కెట్లో డిఏపి బస్తా ధర 1350 ఉండగా యూరియా ధర 266 ఉంది. కొందరు కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తూ, ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పెట్టుబడుల పేరుతో ఒక్క యూరియా బస్తాకు 150 నుంచి 350 -400 వరకు పెంచి వాటికి వడ్డీలు కట్టించుకుని అక్రమంగా అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు. దీనితోపాటు జింక్ లేదా ఇతరత్రా ఎరువులు కొనాలని లింకులు పెడుతున్నట్లు రైతాంగం చెబుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి, పత్తి మొక్కజొన్న జొన్నలు మిర్చి కంది పెసర మినుములు వేరుశనగలు వందల హెక్టార్లలో సాగు అవుతున్నాయి. ఇవే కాకుండా సుమారుగా 5 వేలఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేయబడుతున్నాయి.

ఇదే అదునుగా యూరియా ఇతరత్రా ఎరువుల కొరతను సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు డీలర్లు సొసైటీలు ఆర్ఎస్కే ల వద్ద ఉన్న ధరకే అమ్ముతున్న ప్రైవేట్ డీలర్లు మాత్రం 100లో పెంచే అమ్ముతున్నారు. మరొక పక్క లింకు ప్రొడక్ట్ ఎరువులు కొంటేనే యూరియా అనే చందంగా పరిస్థితి మారింది. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో భారత్ పేరుతో ఐపీఎల్ ఇస్కో క్రిబ్ కో, ఆర్ పి ఎఫ్ కంపెనీలకు చెందిన ప్రొడక్ట్ లు అమ్ముతున్నారు. ప్రైవేటు డీలర్లు తమ షాపుల్లో ఐదు టన్నులు యూరియా కావాలంటే పది టన్నులు 20 20, 316 బయో కంపెనీ న్యూట్రియన్స్ బ్యాగులు కొనాలని లింకు పెడుతున్నారు. జిల్లాల్లో సొసైటీల వద్ద యూరియా కొనాలంటే 20 20 బస్తా తీసుకుంటే మూడు బస్తాల యూరియా ఇస్తామని లేకుంటే ఒకటో రెండో యూరియా బస్తాలు ఇస్తామని హుకుంజారీ చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఫెర్టిలైజర్ షాపులు ఉన్నాయి. ప్రస్తుత అవసరాన్ని గిరాకీని ఆసరాగా చేసుకుని యూరియా కావాలంటే మిశ్రమ ఎరువులు కొనుగోలు చేయాలని షరతు విధిస్తున్నారు. ఈ తంతు తెలిసినా కూడా వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటే వీరి కను సన్నలలోనే ఈ బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నట్లుగా స్పష్టమవుతుంది.

సొసైటీలకు ఆగ్రో రైతు సేవ కేంద్రాలకు ప్రైవేటు డీలర్స్ కు అధికారులు ఎరువులు కేటాయిస్తున్నారు. జిల్లాలోని కొందరు సొసైటీల నిర్వాహకులు ప్రైవేటు డీలర్లకు యూరియా అమ్ముకునేందుకు సహకరిస్తున్నట్లు అక్కడక్కడ బహిర్గతం అవుతుంది. రాత్రి సమయాల్లో యూరియా తరలించి రహస్యంగా అమ్ముతున్నట్లుగా రైతాంగం కంట పడుతున్న విషయాలు ఉన్నాయి. ఎరువులు కేటాయించిన తర్వాత షాపులను తనిఖీ చేసి, రైతులకు పంటల సాగు విస్తీర్ణం, పంట పరిస్థితిని, భూమిలో తేమస్థితిని పరిశీలించి సరఫరా అవసరం మేరకు ఇస్తున్నారా? లేదా అని పరీక్షించే నాధుడే కరువయ్యాడు. సొసైటీలకు కేటాయించిన యూరియా తదితర ఎరువులు రైతాంగానికి సక్రమంగా పంపిణీ అయ్యేలా చూసే పర్యవేక్షణే కొరవడింది.

నానో యూరియాతో తో లింకు పట్ల రైతాంగం అసహనం వ్యక్త పరుస్తున్నారు. నానో యూరియా బాటిల్ తీసుకుంటేనే యూరియా ఇస్తామంటూ కొందరు డీలర్లు లింకు పెడుతుండగా రైతులు అవి తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. గత్యంతరం లేక కొందరు కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా 600కు పైగా ఒక్క యూరియా బస్తాకే ఖర్చు భరించాల్సి వస్తుంది అని వాపోతున్న పరిస్థితి. అధికారులు స్పందించి సొసైటీలు మన గ్రోమోర్ సెంటర్లలో నానో యూరియాను బలవంతంగా అంటగట్టే చర్యలను అరికట్టాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రంలో ని ఆయా జిల్లాల్లో ఎక్కడా కూడా ఎరువుల కొరత లేదని ,అధిక ధరలకు అమ్మినా, లింకు ప్రొడక్ట్ తో కొనుగోలు చేయాలని రైతాంగానికి షరతులు విధించినా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

మరో ప్రక్క నానో యూరియా ఎరువులను వాడాలని రైతులకు అవగాహన కూడా కల్పిస్తున్నామని ,జిల్లాల్లో ప్రతి మూడు రోజులకు యూరియా తదితర ఎరువుల నిల్వలు సరిపడా వస్తున్నాయని, నానో యూరియా నిల్వలు కూడా సరిపడా ఉన్నాయని చెబుతున్నారు. ఇకపోతే ముున్ముందు యూరియా దొరుకుతుందో లేదోనని రైతులు ప్రస్తుత అవసరానికంటే అధికంగా ఎరువులను కొనుగోలు చేస్తుండడం వల్లనే యూరియా తదితర ఎరువుల కొరతకు కారణమవుతుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

మొత్తంగా పరిశీలిస్తే ఎరువుల సరఫరా లో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. రాష్ట్రంలో ఎరువులు యూరియా డిఏపి అవసరానికి సరిపడా లభించడం లేదనేది వాస్తవం. మార్కెట్లో లభించిన అధిక ధరలతో పాటు వేరే ఎరువులు కొనాలనే ఒత్తిడిని రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితి. అందుకే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రైతాంగం రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించింది. కేంద్రం నుండి రావాల్సిన నెలవారి కోటా ప్రకారంగా రాష్ట్రానికి పంపడం లేదనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది. ఇలా రైతులను గందరగోళానికి గురిచేస్తుంది. అందిన మేరకైనా ప్రభుత్వమే స్వయంగా, సక్రమంగా వాటిని రైతాంగానికి అందించేలా చర్యలు చేపట్టలేకపోతున్నది. కారణాలు ఏమైనా సకాలంలో రైతులకు ఎరువులు అందించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయి.

ఎరువులు ఎక్కువ వాడితే దిగుబడి ఎక్కువగా వస్తుందనే దురభిప్రాయంతో రైతాంగం ఉంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని కలుపుకొని కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, రైతాంగానికి కావలసిన ఎరువులు నెలవారి కోటా ప్రకారం రాష్ట్రానికి అందేలా పోరాడాలి. ఆ ఎరువులను ఎప్పటికప్పుడు రైతాంగానికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి.

# సవరించిన పెన్షన్ నిబంధనలను విరమించుకోవాలి

## విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన లో అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం

## టాప్రా అధ్యక్ష కార్యదర్శులు పోలి శంకర్ రెడ్డి ,బొమ్మకంటి బాల్ రాజు




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేనా న్యూస్ ,జూలై 25** : కేంద్ర ప్రభుత్వం సవరించిన పెన్షన్ నిబంధనలను విరమించుకోవాలని ,తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పోలి శంకర్ రెడ్డి, బొమ్మకంటి బాలరాజ్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. సందర్భంగా టాప్రా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, మానవహారంతో నైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని అన్నారు. 8వ సిపిసి (జనవరి 1 ,2025) ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే అమలు చేయాలని, పాత విశ్రాంత ఉద్యోగులకు పే కమిషన్ రాకుండా చేసే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా టాప్రా నాయకులు దెయ్యాల బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గాయపడ్డ మనుబోతు

## -తానూర్ బాలాజీ గుట్ట వద్ద జరిగిన ఘటన



**నిర్మల్ జిల్లా,జూలై 25 :తెలంగాణ సేన న్యూస్ :** తానూర్: మండలంలోని ప్రసిద్ధి గాంచిన బాలాజీ గుట్ట వద్ద అటవీ ప్రాంతంలో అడవిలో సంచరిస్తున్న కుక్కలు తీవ్రంగా దాడి చేయడంతో అతను గాయాలపాలయ్యాడు.గమనించిన స్థానికులు తక్షణమే మాజి ఎంపిపి చంద్రకాంత్ యాదవ్ కి సమాచారం అందించగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత ఫారెస్ట్ అధికారులు, పశువైద్యాధికారిని అక్కడికి రప్పించారు. వారు గాయపడ్డ మనుబోతును పరిశీలించి ప్రాథమిక చికిత్స అందించారు. ఈ ఘటనకు కారణమైన కుక్కలు అడవి ప్రాంతంలో సంచరిస్తున్న వీలైన జంతువులుగా భావిస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా తెలిపారు. ఈ ప్రాంతంలో ఇటీవలి కాలంలో జంతువుల చలనం పెరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మాజి ఎంపిపి చంద్రకాంత్ యాదవ్ మాట్లాడుతూ, బాలాజీ గుట్ట పరిసరాల్లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి నియంత్రణ చర్యలు తీసుకోవాలి,అని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ విభాగం ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మోదీ చిత్రపటానికి పాలాభి షేకం




**ముధోల్: 26 జూలై (తెలంగాణ సేన న్యూస్.) :** మండల కేంద్రమైన ముధోల్ లోని రైతు వేదికలో ఎమ్మెల్యే రామారావు పటేల్, బిజెపి పార్టీ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోది చిత్రపటానికి శు క్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ గరీబ్ కళ్యాణ్ అన్న యోజనలో పథకంలో భాగంగా కేంద్రం నిధుల నుండి ప్రతి లబ్ధి దారునికి 5 కిలోల సన్న బి య్యం అందజేస్తుందన్నారు. దే శ అభివృద్ధి మోదీతోనే సాధ్య మవుతుందన్నారు. కేంద్ర ప్రభు త్వ పథకాలను లబ్దిదారులకు చేకూరేలా కృషి చేస్తానని తెలి పారు.ఈ కార్యక్రమంలో మండ ల అధ్యక్షులు కోరి పోతన్న,నా యకులు తాటివార్ రమేష్, స తీష్ రెడ్డి,దేవోజీ భూమేష్, ధ ర్మపురి శ్రీనివాస్, సప్పటోళ్ల పోతన్న,మారుతి,కిష్టయ్య,బత్తినోళ్ళ సాయి, నిమ్మ పోతన్న, యోగేష్, విఠల్ రావు,కాసరం శ్రీకాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేశ్ దర్బార్ తో పాటు తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణసేన :** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈ నెల 29న కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా కోరుకుంటూ ఎమ్మెల్సీ దయానంద్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు, వారితో పాటు ఐ వి ఎఫ్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్ ఉన్నారు

# విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

## తహసిల్దార్ విశ్వంభర్




**దస్తురాబాద్, జూలై 25 :తెలంగాణ సేన న్యూస్ :** విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని తహశీల్దార్ బత్తుల విశ్వంబర్ అన్నారు. మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను ఎంఈవో గంగాధర్తో కలిసి ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు శుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. హెచ్ఎం చందు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జాలిగామ అంగన్వాడి లో సామూహిక సీమంతాలు



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ అంగన్వాడి 2 లో శుక్రవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శి అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడి 2 లో సామూహిక సీమంతాలు నిర్వహించడం అభిందనీయం అని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బలవర్ధమైన ఆహారం తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వి ఆర్ ఏ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ సునీత, ఆయా ఐలమ్మ, ఆశ వర్కర్ లావణ్య, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ ను అభినందించిన మంత్రి సీతక్క



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో గల్లంతైన నరేష్ మృతదేహం వెతుకులాటలో 48 గంటల పాటు శ్రమించిన తహసీల్దార్ రాజు, గంగారం ఎస్ఐ రవికుమార్ పోలీస్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను ఆబినందించారు.

# ఊరకుంట బడికి దారేది !?

## జంగవాని గూడెం




**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని కొత్తగూడ మండలం జంగవానిగూడెం ( రాంపూర్ ) లో గ్రామ బొడ్రాయి నుండి ఊరకుంట చెరువు అంగన్వాడి మరియు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కు చిన్నారులు విద్యార్థిని విద్యార్థులు వెళ్లాలంటే రోడ్డు అద్వాన స్థితి రాళ్ళల్లో రప్పల్లో వరద ప్రవహించే మురికి నీటిలో స్కూలుకు వెళ్తున్నారు ముఖ్యంగా అంగన్వాడి సెంటర్ ఉండడంతో గర్భిణీ స్త్రీలు బాలింతలు వారి చిన్నారులను పాఠశాలలకు తీసుకువెళ్లాలంటే జాగ్రత్తగా వహించాల్సి వస్తుంది. వెంటనే అధికారులు స్పందించి గ్రామ బొడ్రాయి నుండి ఊరకుంట చెరువు పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారికి సీసీ రోడ్లు రోడ్డుకి సంబంధిత మరమ్మత్తులు పనులు చేపట్టి వెంటనే పనులు చేయాలని గ్రామస్తులు విద్యార్థులు కోరుకుంటున్నారు. ఇ ప్రధాన రహదారి నుండే వ్యవసాయ రైతులు కూలీలు వారి పంట పొలాలకు వెళ్తుంటారు తెలుగు సాంప్రదాయ ఎంగిలిపూలు బతుకమ్మ & సద్దుల బతుకమ్మ పండుగ ను పురస్కరించుకొని ఆదివాసి గిరిజన మహిళలు ప్రకృతిలో విరబూసిన ఎంగిలిపూలు బతుకమ్మను పేర్చి ఆటలాడుతూ గౌరమ్మ పాటలు పాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పండుగను ఆనందంగా నిర్వహించుకుంటారు తధానంతరం సద్దుల బతుకమ్మను ఇదే రహదారిపై మహిళలు ( యువతులు ) చిన్నారులు గౌరమ్మను ఊరకుంట చెరువులో నిమజ్జనం చేస్తారు.

# నాన్న .. మన చెరువు మత్తడి పోస్తుందోచ్ ...



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఓటాయి పెద్ద చెరువు చాలా పేరుగాంచినది చెరువు కింద వ్యవసాయ శిఖం: వందల సంఖ్యలో వ్యవసాయం కొనసాగుతుంది మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వరద ఉద్ధృతి తో అలుగు పోస్తుండడంతో రైతులు అబ్బురపడ్డారు. చిన్నారులు ఉదయాన్నే అలుగు ( మత్తడి ) నీ చూసి ఆనందంతో నాన్న మన చెరువు మత్తడి పోస్తుందోచ్ అంటూ కుర్రాళ్ళు కేరింతలు కొట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రధాన వరి పంట కావడంతో నీటి మీద ఆధారపడి ఉండటంతో గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడంతో వర్షాలు లేక వ్యవసాయానికి నీటి కొరత ఏర్పడడంతో అన్నదాతలు ఆవేదనతో కుమిలిపోయారు ఇంతలోనే వరుణ దేవుడు కరుణించి భారీ వర్షం పడుతుండడంతో రైతులు గంగమ్మ తల్లికి పూజలు చేసి వారి వారి కులదేవతలకు టెంకాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు.

# నరేష్ మృతదేహం లభ్యం



**కొత్తగూడ తెలంగాణ సేన** :మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం సమీపంలో చేపల వేటకు వెళ్లి నరేష్ మృతదేహం 48 గంటల తర్వాత పంట పొలాల్లో లభ్యం. మృతదేహం లభ్యం కావడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు రెండు రోజులుగా వెతుకుతున్న స్థానికులతో పాటు రెవెన్యూ, పోలీస్ అధికారులు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు ఎన్ సీ రాజమౌళి


## గుడాల చంద్ర శేఖర్ గుప్తకు సన్మానం



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులుగా నియామకం అయిన గుడాల చంద్ర శేఖర్ ను శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టులు అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పని చేస్తుందని, రాబోయే కాలంలో మరింత ప్రజలకు చేరువ అయ్యే విధంగా యూనియన్ కృషి చేయాలని అలాగే గజ్వేల్ నియోజకవర్గం టీజేయు అధ్యక్షుడిగా ఎన్నికైన గుడాల శేఖర్ అభినందనీయుడని పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రజల కోసం, జర్నలిస్టుల కోసం పాటుపడాలని ఆకాంక్షించారు, వారితో పాటు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ , ఉత్తునూరి సంపత్, నరేందర్ రెడ్డి,మసూద్ తదితరులు పాల్గొన్నారు

# డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..

## షుగర్‌ను కూకటివేళ్ల నుండి నయం చేసే దివ్యాస్త్రం..!



మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బి6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

# శ్రావణంలో శ్రీశైలం వెళ్లే భక్తులకు అలెర్ట్.!

స్పర్శ దర్శనాలు, అభిషేకాలపై కీలక నిర్ణయం తీసుకున్న దేవస్థానం..! % ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం దేవస్థానంలో శ్రావణ మాసం ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది. శుక్రవారం నుంచి ఆగస్టు 23 వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాలకు కర్నాటక, మహారాష్ట్రతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు తరలిరానున్నారు. శ్రీశైలం : ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం దేవస్థానంలో శ్రావణ మాసం ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది. శుక్రవారం నుంచి ఆగస్టు 23 వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాలకు కర్నాటక, మహారాష్ట్రతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు తరలిరానున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. 16 రోజుల పాటు గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలను నిలిపివేయాలని నిర్ణయించారు. శ్రవణమాసంలో శని, ఆది, సోమవారాలతో పాటు ప్రభుత్వ సెలవుదినాలు, ప్రత్యేక పర్వదినాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేశారు. మొత్తం 16 రోజుల పాటు భారీ రద్దీ ఉంటుందని అంచనా వేస్తూ ఈ మేరకు ఆయా రోజుల్లో గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలు నిలిపివేయనున్నట్లు తెలిపారు.ఆగస్టు మాసంలో నాలుగు రోజుల పాటు స్పర్శ దర్శనాలు పూర్తిగా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు భక్తులుగమనించి సహకరించాలని అధికారులు కోరారు. లడ్డూ ప్రసాదాలు, అన్నదానవిభాగంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆలయ దర్శనాల్లోనూ




మార్పులు చేశారు. తెల్లవారు జామున మార్పులు 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ఉభయ దేవాలయాల్లో మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించి.. అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వనున్నట్లు వివరించారు. శ్రావణ శుక్రవారాల్లో వరలక్ష్మీ వత్రాలు చేసుకునేవారికి స్వామిఅమ్మవార్ల అలంకార దర్శనాలు మాత్రమే కల్పించనున్నట్లు తెలిపారు. రెండవ, నాల్గో శుక్రవారాల్లో ఉచితంగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. క్షేత్ర దర్శనానికి వచ్చే భక్తులు ఆలయ సిబ్బందితో సహకరించాలనిఈవోశ్రీనివాసరావు కోరారు.శ్రావణంలో శ్రీశైలం వెళ్లే భక్తులకు అలెర్ట్.!

# టీటీడీకి భక్తుల భారీ విరాళం.. రూ.3 కోట్ల ఆస్తి, రూ.65 లక్షలు అందజేత



కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలువబడుతున్న తిరుమల, తిరుపతి దేవస్థానానికి ఇద్దరు భక్తులు భారీ విరాళనాన్ని అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఐఆర్ఎస్‌మాజీ అధికారి దివంగత వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావ తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు , బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు.హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో 3,500 చదరపు అడుగులు గల ఉన్న ఆనంద నిలయం భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు.అదేవిధంగా బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు , వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు, వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు , వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షల చొప్పున విరాళంగా అందివ్వాలని సంకల్పించారు.భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్ వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్. వెంకయ్య చౌదరికి అందజేశారు

# ఏపీ జల దోపిడీ!.. వచ్చినవి వచ్చినట్టు కృష్ణా నీళ్లు దిగువకు మళ్లింపు

తెలంగాణకు ఏపీ మరోసారి దగాచేస్తున్నది. మన నీటిహక్కులకు గండికొడుతూ కృష్ణా జలాలను బాబు సర్కారు యథేచ్ఛగా మళ్లించుకు పోతున్నది. ఈ ఏడాది జూన్ మొదటివారం నుంచే కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికీ, లక్షల క్యూసెక్కుల్లో వరద కొనసాగుతుండగా, వచ్చిన వరదను వచ్చినట్టుగా రాయలసీమకు తరలి స్తున్నది.

**ఇండెంట్, ఆర్డర్ లేకుండానే ఇష్టానుసారం తరలింపు**

**ఒకవైపు శ్రీశైలం రిజర్వాయర్.. మరోవైపు తుంగభద్ర..**

**ఇంకోవైపు నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా..**

**సాగర్ నిండకముందే ఈ ఏడాది నీటి తరలింపు మొదలు**

**పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, హంద్రీనీవా, కేసీసీ ద్వారా..**

**నిరంతరాయంగా రాయలసీమకు తరలుతున్న జలాలు**

**అధికారికంగా 23.. అనధికారికంగా 100 టీఎంసీలు**

**కేఆర్ఎంబీ చోద్యం.. చేష్టలుడిగిన తెలంగాణ సర్కార్**

**'నమస్తే తెలంగాణ' పరిశీలనలో విస్తుపోయే నిజాలు**

తెలంగాణకు ఏపీ మరోసారి దగాచేస్తున్నది. మన నీటిహక్కులకు గండికొడుతూ కృష్ణా జలాలను బాబు సర్కారు యథేచ్ఛగా మళ్లించుకు పోతున్నది. ఈ ఏడాది జూన్ మొదటివారం నుంచే కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికీ, లక్షల క్యూసెక్కుల్లో వరద కొనసాగుతుండగా, వచ్చిన వరదను వచ్చినట్టుగా రాయలసీమకు తరలి స్తున్నది. జూరాల వైపు నుంచి 275 టీఎంసీలు, తుంగభద్ర నుంచి 65 టీఎంసీలు పోయినాక కూడా శ్రీశైలం నుంచి పూర్తిస్థాయిలో వదిలితే నాగార్జునసాగర్ ఎప్పుడో నిండిపోవాలి. కానీ, ఏపీ వైపు ఉన్న పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, హంద్రీనీవాతోపాటు సుంకేసుల జలాశయం నుంచి కేసీ కెనాల్ ద్వారా మొత్తంగా సుమారు 100 టీఎంసీల నీటిని తరలించుకుపోయినట్టు అనధికారిక సమాచారం.శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్ ఆధారంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ ద్వారా 44,000 క్యూసెకులు తరలించుకునే సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 40వేల క్యూసెక్కులను తరలిస్తున్నారు. ఇక కర్నూలు జిల్లా ముచ్చుమర్రి వద్ద ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిర్మించారు. శ్రీశైలం జలాశయంలోని 798 అడుగుల నీటిని పంపింగ్ చేయడానికి ఈ పథకాన్ని ప్రతిపాదించారు. కేసీకెనాల్ కింద 49,440 ఎకరాల ఆయకట్టు



అవసరాలను తీర్చడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది. హంద్రీ–నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు రాయలసీమ ప్రాంతంలో పొడవైన కాలువ. శ్రీశైలం జలాశయం నుంచి వరద నీటిని మళ్లించి, సాగునీరు, తాగునీటిని అందించడానికి ఈ ప్రాజెక్టును రూపొందించారు. కాలువ మొదటి దశ మల్యాల వద్ద మొదలై, రాయలసీమలోని నాలుగు జిల్లాల్లోనూ పారుతుంది. ప్రస్తుతం రెండు నదుల నుంచి ఆయా కాలువలకు నీటిని మళ్లిస్తున్నారు.మన ప్రాజెక్టులు వెలవెలకృష్ణా, తుంగభద్ర నదులకు ఈ ఏడాది మే చివరి వారంలో వరద ప్రవాహం మొదలైంది. ఏపీ వైపు తుంగభద్ర, కృష్ణా నదులపై భారీ ఎత్తుపోతల పథకాలు ఉన్నప్పటికీ, తెలంగాణ వైపు మాత్రం ఉమ్మడి పాలమూరు జిల్లాలో తుంగభద్రపై ఒకటి, జూరాల నుంచి శ్రీశైలం వైపు మరొకటి ఉన్నాయి. తుంగభద్రపై కర్ణాటక ప్రాంతంలో ఆర్డీఎస్ ఆనకట్ట నిర్మించారు. కర్ణాటక నుంచి మొదలయ్యే ఈ కాలువ పొడ వు 143 కిలోమీటర్లు. అలంపూర్ నియోజకవర్గంలో ఈ కాలువ 60 కిలోమీటర్ల పొడవున ఉంటుంది.రోజుకు తుంగభద్ర నుంచి 600 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సాగు, తాగునీటి కోసం ఉద్దేశించినది. అయితే, వరద సమయాల్లో కేవలం 1,500 క్యుసెక్కుల నీటిని వదులుతారు. ఏడాది 40 రోజుల వరకు నీటిని విడుదల చేయకుండా నిలిపివేయడంతో విమర్శలొచ్చాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరికల నేపథ్యంలో జూలై 8న నీళ్లు విడుదల చేశారు. ఇప్పటివరకు మూడు టీఎంసీల నీటిని మాత్రమే ఈ ఎత్తిపోతల నుంచి వినియోగించుకోగలిగాం. దాని సామర్థ్యం రోజుకు 1,500 క్యూసెకులు.

**నీటి లెక్కలు తేల్చేవారేరీ?**

వాస్తవానికి, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ వద్ద నీటి విడుదల గణాంకాల నమోదుకు టెలీమెట్రీల వ్యవస్థను మొదటి దశలో 2018లోనే ఏర్పాటుచేశారు. అయితే, ఈ వ్యవస్థ ఏమాత్రం సవ్యంగా లేదని కేఆర్ఎంబీ ఏర్పాటుచేసిన కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. పోతిరెడ్డిపాడు దిగువన 600వ మీటర్ వద్ద ఏర్పాటుచేయాల్సిన టెలిమెట్రీలను ఏకంగా 12.26 కిలోమీటర్ వద్దకు మార్చారని, ఆ పాయింట్ సరికాదని, అక్కడ అమర్చిన నాన్ కాంటాక్ట్ రాడార్ వెలాసిటీ సెన్సార్ కూడా అంత అనువైనది కాదని స్పష్టంచేసింది. నాగార్జునసాగర్, శ్రీశైలం వద్ద తప్ప మిగిలిన ఎక్కడా టెలీమెట్రీలు కచ్చితమైన నీటిప్రవాహ సామర్థ్యాన్ని సూచించడం లేదని తెలిపింది. అనువైన ప్రాంతాల్లో, అనువైన సెన్సార్లను ఏర్పాటుచేయాలని సిఫారసు చేసింది. దీంతో టెలిమెట్రీలు అందుబాటులోకి వచ్చే వరకూ ఇరు రాష్ట్రాల అధికారుల ఆధ్వర్యంలోని జాయింట్ ఇన్‌స్పెక్షన్ టీమ్‌లు లెక్కగట్టిన నీటి గణాంకాలనే అధికారికంగా పరిగణనలోకి తీసుకోవాలని అప్పుడే నిర్ణయించారు.నాటినుంచీ జాయింట్ ఇన్‌స్పెక్షన్ టీమ్ అందజేస్తున్న గణాంకాలను ఎప్పటికప్పుడు కేఆర్ఎంబీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తూ వస్తున్నది. అయితే, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో టీడీపీ సరారు వచ్చాక మాన్యువల్‌గా కూడా గణాంకాలను తీసుకోవడం లేదని, ఏపీ ఇచ్చిన లెక్కలనే బోర్డు నమోదుచేస్తున్నదని అధికారులు చెప్తున్నారు. జూరాల నుంచి శ్రీశైలం వైపు వస్తున్న వరదను ఏపీ తరలించకొనిపోతున్నా ఆ లెకలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, శ్రీశైలం నీటిపారుదల అధికారులు పరిగణనలోకి తీసుకోవడం లేదని అంటున్నారు.హంద్రీనీవా: రాయలసీమ సుజల స్రవంతి పథకం కింద రోజుకు 9,000 క్యూసెకుల నీటిని కృష్ణా నదిలో భారీ కాలువలను తవ్వి.. నీటిని రాయలసీమ ప్రాంతంలోని మూడు జిల్లాలకు తరలిస్తున్నారు.

# ప్రధానిగా 4,078 రోజులు.. ఇందిరాగాంధీ రికార్డును అధిగమించిన



ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగాఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. శుక్రవారంతో (జూలై 25) ఆయన ప్రధాని పదవిని చేపట్టిన 4,708 రోజులు పూర్తిచేసుకున్నారు. దీంతో దేశానికి ఏకబిగిన ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. దివంగత ఇందిరాగాంధీ 1966, జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు 4,077 రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదట ఆ రికార్డు సాధించిన విషయం తెలిసిందే. 2014, మే 26న నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యలు చేపట్టారు. అనంతరం జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆయన బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. దీంతో వరసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కుతుంది.అదేవిధంగా స్వాతంత్ర్యం తర్వాత జన్మించి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన కాంగ్రెసేతర వ్యక్తిగా మోదీ రికార్డు సృష్టించారు. లోక్‌సభలో రెండు సార్లు పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలో వచ్చిన కాంగ్రెసేతర పార్టీ నేతగా కూడా ఆయన చరిత్రల్లోకెక్కారు. ఇందిరాగాంధీ (1971) తర్వాత అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టిన ప్రధానిగా నిలిచారు. ఇక ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దీర్ఘకాలం కొనసాగిన ఖ్యాతి మోదీకే చెందుతుంది. 2001, అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రి అయిన మోదీ, 2014లో ప్రధాని అయ్యేవరకు ఆ పదవిలో కొనసాగుతూ వచ్చారు. అప్పటినుంచి ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.దేశంలో ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులందరిలో వరసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీపక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేత నరేంద్ర మోదీగా రికార్డు సృష్టించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2002, 2007, 2012 ఎన్నికల్లో బీజేపీని గెలిపించారు. అదేవిధంగా 2014, 2019, 2024లో ప్రధాని అభ్యర్థిగా కమలం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు.950లో మోదీ జన్మించారు. హీరాబెన్, దామోదర్ దాస్ మోదీ దంపతులకు ఆయన మూడో సంతానం. విద్యార్థి దశలోనే ఆర్ఎసఎసలో చేరి స్వయంసేవక్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. అతికొద్దికాలంలోనే బీజేపీ అగ్రనాయకత్వం దృష్టిని ఆకర్షించారు. మోదీని ఎల్‌కే ఆడ్వాణీ ప్రోత్సహించారు. 1990లో ఆడ్వాణీ రథయాత్రలో మోదీ పాల్గొన్నారు. 1992లో మురళీ మనోహర్ జోషి చేపట్టిన కన్యాకుమారి–కశ్మీర్ ఏక్తా యాత్రకు మోదీ జాతీయ ఇన్‌చార్జిగా పనిచేశారు. 2001లో గుజరాత్ సీఎం అయ్యారు.గోధ్రా అల్లర్ల సమయంలో మోదీ తీరుపై తీవ్రవిమర్శలొచ్చాయి. సీఎం పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్లు ఎన్డీయే మిత్రపక్షాల నుంచి సైతం వచ్చాయి. అయినప్పటికీ 2014 మేలో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టేవరకు గుజరాత్ సీఎంగా పనిచేశారు. తన హయాంలో వరుసగా మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలలో పార్టీని మోదీ గెలిపించారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు స్థిరంగా..



రెండుగేట్ల ఎత్తి సాగర్‌కు నీటి విడుదశ్రీశైలం, జులై 24 : శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. రెండు క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి 54,590 క్యూసెక్కుల నీటిని సాగరు విడుదల చేస్తున్నారు. జలాశయానికి గురువారం జూరాల గేట్ల ద్వారా 20,590 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 38,545 క్యూసె %ాతీఅయిఅశ్రీఖఎ్రాతీశీయవష్% ఎ శ్రీశైలం, జులై 24 : శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. రెండు క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి 54,590 క్యూసెక్కుల నీటిని సాగరు విడుదల చేస్తున్నారు. జలాశయానికి గురువారం జూరాల గేట్ల ద్వారా 20,590 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 38,545 క్యూసెక్కులు వస్తున్నది. అలాగే, సుంకేసుల నుంచి 43,790 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. గురువారం సాయంత్రానికి 79,899 క్యూసెక్కుల నీరు డ్యామ్‌కు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుతోత్పత్తి కొనసాగుతుండగా.. 66,810 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది.హంద్రీనివా ప్రాజెక్టుకు 1598 క్యూసెక్కులు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1300 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు 24,166 క్యూసెక్కుల నీటిని విడుదలవుతుంది. ప్రస్తుతం జలాశయం నుంచి 1,42,685 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉందని అధికారులు వివరించారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.10 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 205.22 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు వివరించారు. ప్రస్తుతం వర్షాలు కొనసాగుతుండడంతో ప్రాజెక్టుకు వరద కొసాగే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు

# 2, 3 తేదీల్లో విజ్ఞాన్ వర్సిటీ స్నాతకోత్సవం



విజ్ఞాన్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం, వర్సిటీ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మూడవ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాలను ఆగస్టు 2, 3 తేదీల్లో సంయుక్తంగా నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ నాగభూషణ్ తెలిపారు.విజ్ఞాన్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం, వర్సిటీ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మూడవ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాలను ఆగస్టు 2, 3 తేదీల్లో సంయుక్తంగా నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ నాగభూషణ్ తెలిపారు.గురువారం ఏపీలోని వడ్లమూడి విజ్ఞాన్ వర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 2న జరిగే స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, గౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, లిటిల్ మ్యూజీసియన్స్ అకాడమీ ఫౌండర్ కొమండూరి రామాచారి, 3న జరిగే స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరెక్టర్ రామ్‌కుమార్ కాకాని, గౌరవ అతిథిగా విజయవాడలోని ఆర్ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధారాణి హాజరుకానున్నట్టు తెలిపారుస్నాతకోత్సవాల సందర్భంగా 3వేల మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు, వివిధ రంగాల్లో సేవలందించిన నలుగురికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేయనున్నట్టు వెల్లడించారు

# యూరియా వేట.. పొద్దంతా తండ్లాట



ఎరువుల కరువు లేదంటూ ఏలికలు పదే పదే చెప్తున్నా .. పల్లెల్లో పొద్దంతా కనిపిస్తున్న క్యూలు నిజమేంటో తేటతెల్లం చేస్తున్నాయి. యూరియా వేట.. పొద్దంతా తండ్లాటఎరువుల కరువు లేదంటూ ఏలికలు పదే పదే చెప్తున్నా .. పల్లెల్లో పొద్దంతా కనిపిస్తున్న క్యూలు నిజమేంటో తేటతెల్లం చేస్తున్నాయి. గురువారం ఆదిలాబాద్ అర్బన్ ప్రాథమిక సహకార సంఘం వద్ద కనిపించిన దృశ్యమిది.ఉదయం నుంచి పడిగాపులు కాసినా సరిపడా యూరియా అందలేదని రైతులు వాపోయారు. ప్రైవేటుకు వెళ్లాలంటూ అధికారులు సూచిస్తున్నారని వారు వాపోయారు

# బనకచర్లను అడ్డుకుంటాం




**బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ముసె రాము**

**తెలంగాణ నీటి వనరులపై బీఆర్ఎస్వీ అవగాహన**

బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ముసె రాము స్పష్టంచేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కళాశాలల్లో తెలంగాణ నీటి వనరులపై బీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి సెగ్గం దినేశ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ముసె రాము స్పష్టంచేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కళాశాలల్లో తెలంగాణ నీటి వనరులపై బీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి సెగ్గం దినేశ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి ముసె రాము హాజరై విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని, జలదోపిడీ గురించి వివరించారు.కేంద్రంతో చీకటి ఒప్పందంలో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు, సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జల దోపిడీని విరమించుకోని పక్షంలో కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. రానున్న తరాలకు గోదావరి జలాలను కాపాడుకోవడానికి విద్యార్థులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే అన్యాయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు దుర్గం రాజ్‌కుమార్ అన్నారు.ముప్పనపల్లిలోని కస్తూర్బాగాంధీ కళాశాలలో బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టంపై వివరంగా తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి దోపిడీపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నట్టు గుర్తుచేశారు. పదేళ్లలో కేసీఆర్ ప్రగతిని సాధిస్తే, ఇప్పటి ప్రభుత్వం వాటిని కాలరాస్తూ ఏపీకి కట్టబెడుతున్నదని మండిపడ్డారు. నీటికోసం ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి

# స్వేచ్ఛావాణిజ్యం కల సాకారం




దాదాపు నాలుగేళ్ల కాలం... పదహారు దఫాల చర్చలు... నలుగురు ప్రధానులు - ఎట్టకేలకు బ్రిటన్ అభీష్టం నెరవేరింది. గురువారం ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో రెండు దేశాల వాణిజ్య మంత్రులు పీయూష్ గోయెల్, జొనాథన్ రేనాల్డ్స్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై లండన్‌లో సంతకాలు చేశారు. ఈ ద్వైపాక్షిక ఒప్పందాన్ని బ్రిటన్ పార్లమెంటు ధ్రువీకరించాల్సి వుంది.ఆ ప్రక్రియకు ఏడాది సమయం పడుతుందంటున్నారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్య పరిమాణం 12,000 కోట్ల డాలర్లకు చేరుకోవాలన్నది ఎఫ్‌టీఏ లక్ష్యం. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో ఎఫ్‌టీఏ సాకారం కావాలని ఆ దేశం ఎంతగానో ఎదురుచూసింది. అందుకు కారణముంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బయటికొచ్చాక సాగిస్తున్న ఒంటరి ప్రయాణం దాని ఆర్థిక వ్యవస్థను ఒడిదుడుకుల్లో పడేసింది. ఒకప్పుడు ప్రపంచంలో రవి అస్తమించని సామ్రాజ్యాన్నేలిన దేశం ఇప్పుడు ఎదురు చూపులు చూడటం మొదలైంది. అందుకే కన్సర్వేటివ్ పార్టీకి చెందిన బోరిస్ జాన్సన్ ప్రధానిగా వున్నప్పుడు 2022లో తొలిసారి ఎఫ్‌టీఏ కుదుర్చుకోవాలన్న ప్రతిపాదన వచ్చింది. ఆయన స్థానంలో అదే పార్టీకి చెందిన లిజ్ ట్రస్ వచ్చారు. ఆమె 49 రోజుల్లోనే పదవి పోగొట్టుకున్నారు. తదనంతరం భారత్ మూలాలున్న రిషి సునాక్ ప్రధాని అయ్యారు. ఆయన కూడా నిష్క్రమించి ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించి ప్రస్తుత ప్రధాని స్టార్మర్ బాధ్యతలు స్వీకరించారు. వీరిలో అందరూ భారత్‌తో ఎఫ్‌టీఏ కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినవారే. మొన్నటి ఎన్నికల్లో లేబర్ పార్టీ ప్రధాన వాగ్దానాల్లో భారత్‌తో ఎఫ్‌టీఏ కుదుర్చుకుంటామన్నది ఒకటి. మొత్తానికి అనేక రకాల అడ్డంకులూ, అపోహలూ అధిగమించి ఒప్పందం సాకారమైంది. ఎఫ్‌టీఏ వల్ల బ్రిటన్‌లో ఏటా కొత్తగా 2,200 ఉద్యోగాలొస్తాయని, దేశ జీడీపీ 480 కోట్ల పౌండ్ల (రూ. 56,150 కోట్లు) మేర పెరుగుతుందని అంచనా. అయితే రెండు దేశాల్లోనూ ఎఫ్‌టీఏపై అసంతృప్తి తక్కువేమీ లేదు. ఈ ఒప్పందం వల్ల ప్రధానంగా లాభపడేది స్కాచ్ విస్కీ, జిన్ ఉత్పత్తిదార్లు, బ్రిటన్ కార్ల పరిశ్రమలు. జిన్, స్కాచ్ విస్కీలపై ప్రస్తుతం 150 శాతం దిగుమతి సుంకాలుండగా, అవి 75 శాతానికి పడిపోతాయి. వచ్చే పదేళ్ల కాలంలో 40 శాతానికొస్తాయి. అలాగే బ్రిటన్ కార్లపై ప్రస్తుతం 100 శాతం సుంకాలున్నాయి. అవి పది శాతానికి పడిపోతాయి. ఎగువ మధ్య తరగతి, సంపన్న వర్గాలకు ఇది ఊరటనిచ్చే ఖబురు. మన ఎలక్ట్రిక్, హైబ్రిడ్ కార్లకు కూడా గిరాకీ ఏర్పడుతుంది. ఈ రంగంలో టాటాలకు డబుల్ ధమాకా అని చెప్పాలి. బ్రిటన్‌లో ఆ సంస్థ ఉత్పత్తి చేసే జాగ్వార్ ల్యాండ్ రోవర్‌లకు మన దేశంలో... ఇక్కడ ఉత్పత్తయ్యే టాటా ఎలక్ట్రిక్, హైబ్రిడ్ కార్లకు బ్రిటన్‌లో మార్కెట్ లభ్యత పెరుగుతుంది. మన దేశం నుంచి వెళ్లే 99 శాతం ఎగుమతులకు కూడా ఎఫ్‌టీఏ అమల్లోకొస్తే సుంకాల బెడద వుండదు. బ్రిటన్ నుంచి మనకొచ్చే దిగుమతులపై సుంకాలు 15 శాతం నుంచి ఒక్కసారిగా 3 శాతానికి పడిపోతాయి. చాలా సరుకులపై కస్టమ్స్ సుంకాలు తగ్గిపోతాయి. మన సాగు రంగానికి ఎఫ్‌టీఏ ఎంతగానో దోహదపడుతుందని వాణిజ్య నిపుణులంటున్నారు. ప్రస్తుతం బ్రిటన్‌కు మన వార్షిక సాగు ఎగుమతుల విలువ కేవలం 81 కోట్ల డాలర్లు. ఈ ఒప్పందం వల్ల మన నుంచి తేయాకు, మామిడిపళ్లు, ద్రాక్ష, సుగంధ ద్రవ్యాలు, చేపలు, రొయ్యలు, ఎండ్రకాయలు వగైరాల ఎగుమతులు అపారంగా పెరుగుతాయని అంచనా వుంది. సేవల రంగానికి సంబంధించినంతవరకూ యోగా బోధకులు, సంగీతవేత్తలు, పాకశాస్త్ర ప్రవీణులకు డిమాండ్ పెరుగుతుంది. ఈ రంగాల్లో పనిచేసే వారికోసం ఏటా 1,800 వీసాలు జారీచేస్తారు.వాహన విడి భాగాలు, వస్త్రాలు, పాదరక్షలు, క్రీడోపకరణాలు, ఆటబొమ్మలు, బంగారం, వజ్రాభరణాలు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, సేంద్రీయ రసాయనాలు, ఇంజన్లు వగైరాలపై దాదాపు 4 నుంచి 16 శాతం వరకూ సుంకాలు విధిస్తున్నారు. ఒప్పందం అమల్లోకొస్తే ఆ సుంకాలు కనుమరుగవుతాయి. కనుక ఎగుమతులు ఊపందుకుంటాయి. పర్యవసానంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.ఎఫ్‌టీఏపై రెండు దేశాల్లోనూ విమర్శలూ, ఆందోళనలూ వున్నాయి. ఇది అమల్లోకొస్తే స్వల్పకాలిక వీసాపై వచ్చే భారతీయ కార్మికులకూ, వారి యాజమాన్యాలకూ జాతీయ బీమా సంస్థ ఎన్ఐసీకి చేసే చెల్లింపుల నుంచి మూడేళ్ల మినహాయింపు ఇవ్వదల్చుకున్నారని, ఇందువల్ల దేశ ఖజానాకు ఏటా పది లక్షల పౌండ్ల నష్టంతోపాటు దేశీయ కార్మికుల ఉపాధికి గండిపడుతుందని కన్సర్వేటివ్ పార్టీ ఆరోపిస్తోంది.ప్రస్తుతం ఆ మినహాయింపు ఏడాది కాలానికి మాత్రమే వుంది. వలస విధానం మారదని, ఇప్పటికన్నా భారతీయ కార్మికుల సంఖ్య పెరిగే అవకాశం లేదని ప్రభుత్వం చెబుతోంది. తమ రంగాన్ని ఎఫ్‌టీఏ విచ్ఛిన్నం చేసిందని, మేధోహక్కుల పరిరక్షణ సంగతి పట్టించుకోలేదని బ్రిటన్ ఫార్మా రంగం ఆరోపణ. ఒకవేళ పట్టించుకుని ఉంటే మన దేశంలో జెనెరిక్ ఔషధ పరిశ్రమ దెబ్బతినేది. ఆటోమొబైల్ విడిభాగాల రంగంలో బ్రిటన్ ప్రవేశిస్తే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) రంగం నష్టపోతుంది. అందుకు ప్రతిగా మన ఎంఎస్ఎంఇలకు కూడా బ్రిటన్ చోటిస్తే వేరుగా వుండేది. ఇక 2027 నుంచి బ్రిటన్ అమలుచేయబోతున్న 'కార్బన్ టాక్స్' అంశాన్ని ఏం చేశారో వెంటనే తెలియలేదు. కార్బన్ టాక్స్ వల్ల మన ఇనుము, ఉక్కు, అల్యూమినియం, ఎరువులు, సిమెంట్ రంగాలు దెబ్బతినే అవకాశం వుంది. మొత్తానికి ఎఫ్‌టీఏ అమల్లోకొచ్చాక దాని అసలు కథ ఏమిటన్నది తెలుస్తుంది.

# ఎన్నాళ్లీ జనహననం?



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి సిఫార్సు చేసి ప్రపంచాన్ని నివ్వెరపరిచిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ గాజాలో కొనసాగిస్తున్న మారణకాండను ఆపదల్చుకోలేదని తాజా అమానుష ఉదంతం రుజువు చేస్తోంది. నిరాయుధ పౌరులనూ, మరీ ముఖ్యంగా స్త్రీలనూ, పిల్లలనూ హతమార్చటం ఇజ్రాయెల్ సైన్యానికి గత ఇరవైయ్యొక్క నెలలుగా రివాజుగా మారినా... ఆదివారం జరిగిన ఘోరం అత్యంత హేయమైనది. ఐక్యరాజ్యసమితి సంస్థ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం (డబ్ల్యూఎఫ్‌పీ) ఆధ్వర్యాన ఆహార పంపిణీ మొదలుపెట్టబోతుండగా పౌరు లను చుట్టుముట్టి శతఘ్నులతో, స్నైపర్లతో విరుచుకుపడి 90 మందికిపైగా పౌరుల్ని ఇజ్రాయెల్ సైన్యాలు పొట్టనబెట్టుకున్నాయి. 2023 అక్టోబర్ 7న తమ భూభాగంలోకి అడుగుపెట్టి 1,200 మంది పౌరులను కాల్చిచంపి, మరో 251 మందిని అపహరించిన మిలిటెంట్ సంస్థ హమాస్‌ను తుదముట్టించటానికి దాడులంటూ మొదట్లో చెప్పిన ఇజ్రాయెల్ ఆనాటినుంచి మారణకాండ కొనసాగిస్తూనే ఉంది. అధికారిక లెక్కప్రకారం ఇప్పటికి 60,000 మంది పౌరులు మరణించారంటున్నా... అంతర్జాతీయ మేగజిన్ లాన్సెట్ నిరుడు జూన్‌లో ప్రకటించిన నివేదిక అది దాదాపు రెండు లక్షలంటోంది. మధ్యధరా సముద్ర తీరానవున్న గాజా స్ట్రిప్ అనే చిన్న ప్రాంతాన్ని వదిలి రావటానికి ససేమిరా అంటున్న స్థానికులను హతమార్చయినా ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ ప్రయ త్నిస్తోంది. ఆ ప్రాంతాన్ని సైతం తమ దేశంలో విలీనం చేసుకోవాలన్నది దాని ఆంతర్యం. గతంలో పాలస్తీనాపై విరుచుకుపడినప్పుడల్లా ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని 51వ అధికర ణాన్ని ఇజ్రాయెల్ ప్రస్తావించేది. సాయుధ ముఠాలు దాడులకు దిగితే ఆత్మరక్షణ చేసుకునే హక్కు దేశాలకుంటుందని ఆ అధికరణ చెబుతోంది. కానీ పాలస్తీనాలో తనదికాని భూభాగాన్ని ఆక్రమించుకుని, దాన్ని విస్తరించాలనుకున్నప్పుడల్లా ఇజ్రాయెల్ ఈ అధికరణను సాకుగా చూపుతోంది. హమాస్ సంస్థ దాడుల్ని ఎవరూ సమర్థించరు. ప్రజల కోసం పోరాటం చేస్తున్నామని చెబుతూ వారికే నష్టం కలిగించే ఆ సంస్థ చర్యల్ని మొదటినుంచీ అందరూ వ్యతిరేకి స్తున్నారు. కానీ గత 21 నెలలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండ మాటేమిటి? కేవలం 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంగల చిన్న ప్రాంతంపై యుద్ధ విమానాలతో, బాంబులతో, క్షిపణులతో దాడులు సాగించటం ఏ అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం సబబవుతుంది?ఇజ్రాయెల్ మిత్ర దేశమన్న సాకుతో పెద్ద పెద్ద దేశాలే అది సాగిస్తున్న మారణకాండను విస్మ రిస్తున్న తరుణంలో ఇటీవల 12 చిన్న దేశాలు కొలంబియాలోని బగోటాలో అత్యవసర శిఖరాగ్ర సదస్సు నిర్వహించి కార్యాచరణకు దిగబోతున్నట్టు ప్రకటించటం ఉన్నంతలో వూరటనిచ్చే అంశం. బొలీవియా, కొలంబియా, క్యూబా, ఇండొనేసియా, ఇరాక్, లిబియా, మలేసియా, నమీ బియా, నికరాగువా, ఒమన్, సెయింట్ విన్సెంట్, దక్షిణాఫ్రికాలు వీటిలో వున్నాయి. ఈ సమావేశానికి హాజరైనా, అది విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై సంతకం చేయాలా వద్దా అన్న మీమాంసలో పడిన మరో 20 దేశాలు వచ్చే సెప్టెంబర్‌కల్లా ఏ సంగతీ తేల్చాలని సదస్సు గడువు విధించింది. ఇజ్రాయెల్‌పై దక్షిణాఫ్రికా ఇప్పటికే అంతర్జాతీయ నేర న్యాయస్థానంలో ఫిర్యాదు చేసింది. తనదికాని ఒక ప్రాంతంపై దండెత్తి, అక్కడి పౌరులు ఎటువైపు కదలాలో హుకుం జారీ చేసే ఇజ్రాయెల్ ఆగడం నాగరిక ప్రపంచ ఉనికికే పెను సవాలు. ఇజ్రాయెల్ ఇష్టారాజ్యంగా మానవ హననానికి పాల్పడుతుంటే చూస్తూ కూర్చున్న దేశాలకు కూడా రేపన్నరోజు ఇదే గతి పట్టదన్న గ్యారెంటీ ఏం లేదు. అందుకే అంతర్జాతీయ చట్టాలకూ, ఐక్యరాజ్యసమితి చార్టర్లకూ, మానవ హక్కులకూ ఇజ్రాయెల్ పెనుముప్పుగా మారిందని 12 దేశాల సదస్సు వ్యాఖ్యానించింది.అయితే ఇజ్రాయెల్ ఏం చేసినా సమర్థించటం అలవాటైన అమెరికాను కాదని ఎన్ని దేశాలు ఈ సదస్సుతో గొంతు కలుపుతాయన్నది ప్రశ్నార్థకం. ఇప్పటికే 'ఇంకా' సంతకం చేయని దేశాలకు దూతల్ని పంపి 'దారికి తేవాలని' అమెరికా నిర్ణయించుకుంది. ఈ సదస్సుపై ట్రంప్ కారాలూ మిరియాలూ నూరుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఉనికిలోకొచ్చిన అంతర్జాతీయ సంస్థలు మొదటినుంచీ ద్వంద్వ ప్రమాణాలతో వ్యవహరిస్తున్నాయి. అందరికీ ఒకే న్యాయం భావన వదిలి సంపన్న దేశాలతో ఒక విధంగా, బడుగు దేశాలతో మరో రకంగా ప్రవర్తిస్తున్నాయి. అందువల్లే ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి తదితర వేదికలపై ఇప్పుడెవరికీ పెద్దగా భ్రమలు లేవు. ఉన్నంతలో కొలంబియా సదస్సు ఒక ఆశాకిరణం.ఆహార పంపిణీ కేంద్రాలు ఐక్యరాజ్యసమితి సంస్థల కనుసన్నల్లోనే వుంటున్నా అవి పాలస్తీనా ప్రజల పాలిట ఉచ్చుగా మారుతున్నాయి. ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు మాత్రమే కాదు.. చివరకు ఆహార పంపిణీ కేంద్రాలు సైతం ఇజ్రాయెల్ సైనికుల దాడులకు లక్ష్యమవుతున్నాయి. ఆకలితో నకనకలాడుతూ తిండికోసం జనం ఒకచోట గుమిగూడినప్పుడు కాల్చి చంపితే గాజాను ఖాళీ చేయించాలన్న తమ పథకం పారుతుందని ఇజ్రాయెల్ భావిస్తున్నట్టుంది. ఒకనాడు నాజీ జర్మనీ లక్షలాదిమంది యూదుల్ని చిత్రహింసల శిబిరాలకు చేర్చి అమానుషంగా అంతమొందించింది. ఆ తరహాలోనే పాలస్తీనాలో రఫా వంటి చోట్ల శిబిరాల నిర్మాణం మొదలైంది. మరో జనహననాన్ని నాగరిక ప్రపంచం సహిస్తుందా? ప్రపంచ ప్రజానీకం మేల్కొని తమ తమ దేశాల్లోని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తే తప్ప ఇజ్రాయెల్ దురాగతాలు ఆగవు.

# కృత్రిమ రచన



ఆత్మ అనేది కేవలం స్వర్గలోక సంబంధి కాదు. దానికి భౌతిక ఉనికి లేనంతమాత్రాన అది భావ వాదులకు మాత్రమే చెందినది కాదు. అదేంటో చూపలేకపోయినా, అది లేకపోవడమంటే ఏమిటో మనకు తెలుసు. ఈ మెటీరియలిస్టు ప్రపంచంలో ఆత్మగల్ల మనుషులను వెతికే ప్రయత్నం కాదిది. కృత్రిమ మేధ (ఏఐ) సందర్భంలో ఆత్మ ప్రాధాన్యతను అర్థం చేయించాలన్న ఆరాటం. మానవీయ సహజ మేధనూ, యాంత్రిక కృత్రిమ మేధనూ విడదీస్తున్నది ముఖ్యంగా ఆ ఒక్కటే!'ఈ కంప్యూటర్ కాలంలో' అని చెప్పడం నుంచి, 'ఈ కృత్రిమ మేధ కాలంలో' అనడం వరకు పయనించాం. మానవ నాగరికత ఒక క్రమ పరిణామమే అయినా, అది ఒక్కోసారి పెద్ద అంగ వేస్తుంది. నిప్పును పుట్టించడం, విద్యుత్‌ను కనుగొనడం, ఇంటర్నెట్ లాంటి మరో విప్లవాత్మకమైన మార్పు కృత్రిమ మేధ అని పండితులు అంటున్నారు. మనిషి తాను ఎదిగే క్రమంలో ఎన్నో ఉపకరణాలనూ, సాంకేతిక పరిజ్ఞానాలనూ రూపొందించుకున్నాడు.ఆ ఉపకరణాలు, పరిజ్ఞానాల ఊతంగా మరింత ఎదిగాడు. కానీ ఏఐ కేవలం మనిషి చేతిలో మరో పనిముట్టు కాదు, మరో అద నపు పరిజ్ఞానం అంతకన్నా కాదు. అంతకు మించి! పర్యావరణ పరిష్కారాలు సూచిస్తుందంటున్న ఏఐ టెక్నాలజీ నిజానికి అత్యధిక కార్బన్ ఫుట్‌ప్రింట్స్‌కు కారణమవుతోందనీ, జలవనరులను విపరీతంగా తోడేస్తోందనీ పర్యావరణవేత్తలు ఇప్పటికే ఆందోళన చెందుతున్నారు. కానీ ఇవేవీ ఏఐని వ్యతిరేకించడానికి తక్షణ కారణాలు కాదు. ఇతర పరిజ్ఞానాలు కనీసం మన అంచనాలో మనిషిని సుఖపెట్టడానికి రూపొందినవి. కానీ ఏఐ ఏం చేయనుందో మనకు ఏ అంచనా లేదు!సాహిత్య ప్రపంచంలో కొంతకాలంగా ఉన్న భయం ఈ మధ్య ఒక 'ఓపెన్ లెటర్' రూపం దాల్చింది. యంత్రాలు సృష్టించిన పుస్తకాలను విడుదల చేయకూడదంటూ ఈ జూన్ నెలలో పదుల కొద్దీ రచయితలు అమెరికాలోని పెంగ్విన్ రాండమ్‌హౌజ్, హార్పర్ కొలిన్స్ లాంటి ప్రచురణకర్తలకు బహిరంగ లేఖ రాశారు. ఏఐ - కల్పిత పుస్తకాలను విడుదల చేయడానికి 'రచయితల'ను సృష్టించ బోమనీ, ఒకవేళ మానవ రచయితలే అలాంటివి కల్పిస్తే వాటిని 'మారుపేర్ల'తో అనుమతించ బోమనీ, ఈ 'దొంగతనానికి' ఏ విధంగానూ మద్దతివ్వబోమనీ ప్రచురణకర్తలు ప్రతిన బూనాలని వారు కోరారు. ఒక పుస్తకం తుదిరూపు వరకు భాగమయ్యే మనుషుల ఉద్యోగాలను ఏఐ టూల్స్‌కు బలిపెట్టకూడదనీ అడిగారు. ఘంటాలను దాటి, పెన్నుకు బదులుగా టైప్ రైటర్‌నో, కంప్యూటర్‌నో వాడటం లాంటి పరిణామం కాదిది. ఏకంగా రచయితనే పక్కకు తప్పించేది! అందుకే రచయితల అనుమతి లేకుండా, రాయల్టీలు చెల్లించకుండా రూపొందిన కృత్రిమ మేధను ప్రచురణకర్తలు వాడకూడదనే విన్నపం కూడా వీటిల్లో ఉంది. ఎటూ 'దోపిడీ'కి గురవుతున్న శ్రమకు పరిహారం కోరుకోవడం ఇది! సాహిత్యం అంటేనే మానవ అనుభవం. లోలోపలి తరంగం, అంతరంగ జ్వలనం, ఆనంద చలనం. అవేమీ లేని ఏఐ ఎలా రాస్తుంది? 'ఎలక్ట్రిక్ గొర్రెలను కలగంటుందా ఏఐ?' అని అడుగు తాడు కవి డేవిడ్ స్టీర్. 'ఒక రచన చేస్తున్నప్పుడు రచయిత రాస్తున్న ప్రతి పదాన్నీ తెలిసో, తెలియకో ఎంపిక చేసుకుంటాడు. పది వేల పదాల కథకు పది వేల ఎంపికలు. అలాంటి స్పృహ లేనందువల్ల కృత్రిమ మేధ 'కళ'ను సృష్టించలేదంటాడు అమెరికన్ సైన్స్ ఫిక్షన్ రచయిత టెడ్ చియాంగ్. "ఒక మనిషి మీకు 'ఐ యామ్ సారీ' అని చెప్పినప్పుడు, గతంలో ఇతర జనాలు క్షమాపణ కోరుకున్నా రన్నది విషయం కాదుబీ 'ఐ యామ్ సారీ' అనేది పరిగణించాల్సినంతటి అసాధారణమైన పదబంధం కాదన్నది విషయం కాదు. ఒకవేళ ఒకరు నిజాయితీగా చెబితే, ఆ క్షమాపణ విలువైనదీ, అర్థవంతమైనదీ అవుతుందిబీ అలాంటి క్షమాపణలు గతంలో చెప్పివున్నప్పటికీ." ఒక రచయిత రాసేది అతడిదైన లోలోపలి వాక్యం. అది అతడికి మాత్రమే ప్రత్యేకం. అతడి అనుభవమే ఆ వాక్యం రాయడానికి పురిగొల్పుతుంది. యజమానిని చూడగానే కుక్క ప్రేమగా తోక ఊపుతుంది. దాని అన్ని కండరాలూ సంతోషంతో నర్తించడాన్ని ఆ తోక ఊపు సంకేతిస్తుంది. ఇలాంటి చిరు ఉద్వేగపు అనుభవం కూడా ఉండని ఏఐ ఏం రాయగలదు? ప్రదేశాలు, వస్తువులు మనిషి ఉనికితో ముడిపడి ప్రత్యేకమవుతాయి. ఏఐకి లేనిదే ఆ మహత్తర మానవీయ స్పర్శ. కేవలం అన్నింటినీ రుబ్బి, 'అలాగరిథమ్' వండివార్చే రచనలో ఆత్మ ఎలా ఉంటుంది? మరి, ఎటూ కళ కాకుండాపోయే ఆ ఏఐ కల్పిత కృత్రిమ రచనల పట్ల భయం దేనికి అనేది ప్రశ్న. సగటు పాఠకుడికి ఆ మీడియోకర్ రచనే బాగుందనిపించొచ్చు. ఇక అదే ప్రమాణం అయ్యి, 'అసలు'ది తీర్పునకు లోనవుతుందేమో నని ఒక సృజనాత్మక భయం!త్రిపురనేని గోపీచంద్ నవల 'పండిత పరమేశ్వర శాస్త్రి'లో ఒక పాత్రను 'సజ్జలు సజ్జలు' అని వెక్కిరిస్తారు అతడి సాహిత్య మిత్రులు. కోడి సజ్జలు తిని సజ్జలు విసర్జిస్తుంది, ఏమీ జీర్ణం చేసు కోకుండానే. ఎంతో మేధావిగా కనబడే ఆ రచయిత, ఏదీ తనలోకి ఇంకించుకోకుండానే మాటలు వల్లెవేస్తుంటాడని వారి ఉద్దేశం అనుకోవాలి. ఏఐ రచనలకు ఈ ఉదాహరణ బాగా పనికొస్తుంది. అయితే, అసలు ఇప్పుడు ఉన్నది ఇంకా 'ఆదిమ' ఏఐ మాత్రమేననీ, ముమ్ముందు ఇంకా ఆధునికం అవుతుందనీ చెబుతున్నారు.

# నాటో మొరటు భాష!



ఆర్నెల్లు సావాసం చేస్తే వారు వీరవుతారంటారు. కానీ ఆర్నెల్ల నిరీక్షణ తర్వాత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో కొద్దో గొప్పో సయోధ్య కుదిరేసరికి నాటో కూటమి ఆయన లక్షణాలు పుణికి పుచ్చుకున్నట్టు కనబడుతోంది. రష్యాతో వాణిజ్యం సాగిస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ భారత్, చైనా, బ్రెజిల్ దేశాలకు చేసిన హెచ్చరిక దీన్నే చాటు తోంది. ట్రంప్‌తో నాలుగు రోజులక్రితం భేటీ అయ్యేవరకూ తన భవిష్యత్తు ఏమవుతుందోనన్న బెంగతో నాటో దిగాలుగా, అయోమయంగా వుంది. ఎందుకంటే నాటో ఖర్చులో సింహభాగం అమెరికాదే. అది తప్పుకున్న మరుక్షణం సంస్థ కుప్పకూలుతుంది. ట్రంప్ ప్రసన్న వదనంతో పలక రించేసరికి పులకరించి తన స్థాయి ఏమిటన్నది నాటో మరిచిందని రూట్ మాటలు చెబుతున్నాయి. ఈ మూడు దేశాలూ యుద్ధం వద్దని రష్యాకు నచ్చజెప్పాలట. లేనట్టయితే ఆ పర్యవసానాలు ఈ దేశాలూ ఎదుర్కొనాల్సి వస్తుందట. ఇంకా వలస పాలన మాటున దోపిడీ సాగించిన నాటి రోజులే వున్నాయని రూట్ భ్రమపడుతున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ఎవరూ సమర్థించరు. అలాగే గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం, ఇటీవల ఆ దేశమే ఇరాన్‌పై చేసిన దాడి, దానికి వత్తాసుగా అమెరికా సాగించిన దాడులు అంగీకరించరు. నాటో దన్నుతో ఉక్రె యిన్ కావాలని రష్యాతో గిల్లికజ్జాలకు దిగిన వైనం అందరికీ తెలుసు. తమ చేతికి మట్టి అంటకుండా రష్యాను దెబ్బతీసి, దాన్ని సర్వనాశనం చేయగలమన్న భ్రమలో యూరప్ దేశాలు ఉక్రె యిన్‌ను ఉసిగొల్పాయి. కానీ మూడేళ్లయినా ఆ యుద్ధం ఆగకపోవటంతో యూరప్ దేశాలకు దిక్కు తోచటం లేదు. ఆ నిరాశా నిస్పృహల పర్యవసానంగానే నాటో కూటమి అతిగా మాట్లాడుతోంది. అటువంటి బెదిరింపులకు దిగేందుకు తనకున్న అర్హతేమిటో నాటో గమనించుకోలేదు. 1949లో ఆవిర్భావం మొదలుకొని దాని చరిత్రంతా దురాక్రమణలు, యుద్ధాలే. నిక్షేపంగా వున్న లిబియాపై చమురు, సహజవాయు నిక్షేపాల్ని కొల్లగొట్టడానికి దండెత్తి, రసాయన ఆయుధాలున్నా యంటూ ఆరోపించి, పాలకుడు గడాఫీని దారికి తెచ్చుకుని, ఆయన నిరాయుధుడు కాగానే సాయుధ ముఠాలను ఎగతోసింది నాటోయే. ఆ ముఠాలతో ఆయన్ను అత్యంత అమానుషంగా హత్య చేయించింది కూడా నాటోయే. 2011 మొదలుకొని ఇప్పటివరకూ ఆ దేశం అంతర్యుద్ధంతో సతమతమవుతోంది. బోస్నియా, హెర్జ్‌గోవినా, కొసావో, అఫ్గాన్, ఇరాక్, సోమాలియా తదితర చోట్ల అమెరికాతో కలిసి, విడిగా నాటో సృష్టించిన కల్లోలం సామాన్యమైంది కాదు. ఈ యుద్ధాల్లో లక్షలాది మంది పౌరులు మరణించారు. రష్యా%-%ఉక్రెయిన్ లడాయిలోఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సాయాన్నందిస్తూ ఈ యుద్ధం ఆరకుండా కాపాడుతున్నది కూడా నాటోయే. అలాంటి సంస్థ ఏ అర్హతతో మననూ, వేరే దేశాలనూ బెదిరిస్తుంది? నాటో అనేది పుట్టుకనుంచీ అమెరికా కోసం, దాని ప్రయోజనాల పరిరక్షణ కోసం పనిచేస్తున్న పెద్ద పోలీస్. ఒక సైనిక కూటమిగా వుంటూ ప్రపంచ దేశాలపై ఆంక్షలు విధించటం సాధ్యమనే నాటో అనుకుంటున్నదా? ఆ పని యూరప్ దేశాలది. కానీ వాటికి హెచ్చరించటం సంగతలా వుంచి అడిగే ధైర్యం కూడా లేదు. ఒకనాడు సంపన్న రాజ్యాలుగా చలామణి అయిన యూరప్ దేశాలు ఇప్పుడు ఉత్పాదకతను పెంచటం ఎలాగో... అరకొర ఆర్థిక వ్యవస్థలతో ప్రజానీకంలో పెరుగుతున్న అసంతృప్తిని చల్లార్చటం ఎలాగో అర్థంకాక తలలు పట్టుకుంటున్నాయి. ఈ దేశాలతో కూడిన నాటో మాత్రం పెద్ద మాటలు మాట్లాడుతోంది. ఇన్నేళ్ల అమెరికా సాహచర్యంతో ఇష్టాను సారం బడుగు దేశాలపై బలప్రయోగం చేయటం అలవాటైన నాటోకు ఈ ప్రపంచంలో ఐక్యరాజ్య సమితి, భద్రతామండలి వంటి అంతర్జాతీయ వేదికలున్నాయని కూడా గుర్తున్నట్టు లేదు. ఆంక్ష లైనా, విధినిషేధాలైనా వాటిద్వారా అమలు కావాలి. అదనంగా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) వంటివి వున్నాయి. రష్యాతో వ్యాపారం చేయాలో లేదో అమెరికా, యూరప్‌సొంతంగా నిర్ణయించుకోవచ్చు. అందులో ఎవరూ జోక్యం చేసుకోలేరు. కానీ మేమే కాదు... ఎవరూ వ్యాపారం చేయకూడదంటే చెల్లదు. తన ఇంధన అవసరాలేమిటో, దాన్ని నెరవేర్చుకోవటానికి అనుసరించాల్సిన వ్యూహమేమిటో భారత్ ఆలోచించుకుంటుంది. రష్యాపై అమెరికా ఆంక్షలు విధించినా మన దేశం బేఖాతరుచేసింది. రష్యా చవగ్గా అమ్మజూపిన ముడి చమురు, సహజ వాయువు కొనుగోలు చేసింది.క్రితంతో పోలిస్తే 2023లో రష్యా నుంచి చమురు, సహజవాయు దిగుమతులు 1,500 శాతం పెరగటానికి ఇదే కారణం. చైనా, బ్రెజిల్ కూడా ఈ దోవనే వెళ్లాయి. రష్యాను ఏకాకిని చేయాలన్న పాశ్చాత్య ప్రపంచం కలల్ని బద్దలుకొట్టాయి. మన విదేశాంగ శాఖ నాటో ద్వంద్వ ప్రమాణాలను సరిగానే ఎత్తిచూపింది. ప్రజల ఇంధనావసరాలు మినహా తమకేదీ ప్రాముఖ్యంగల అంశం కాదని జవాబిచ్చింది. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురు కొనుగోలు చేసిన మన దేశం, ఇప్పుడు 40 దేశాలనుంచి కొంటున్నది. రష్యాపై తీసుకొచ్చిన అభిశంసనపై ఓటింగ్ జరిగినప్పుడల్లా ఐక్యరాజ్యసమితిలో మన దేశం గైర్హాజరైంది. అదే సమయంలో యుద్ధాన్ని విరమించాలని రష్యా అధినేత పుతిన్‌కు నచ్చజెప్పింది. అదే సలహా ఉక్రెయిన్‌కు కూడా ఇచ్చింది. ఇవి తెలియకుండా ఇష్టానుసారం మాట్లాడటం, హెచ్చరికలు జారీ చేయటం తగదని నాటో గుర్తించాలి. తెలిసీ తెలియ కుండా తగుదునమ్మా అని జోక్యం చేసుకుంటే వున్న పరువు కాస్తా పోతుందని గుర్తెరగాలి.

# చిత్తశుద్ధి లేని నిషేధం!

రాజ్యాంగంలోని మూడు వ్యవస్థల తాలూకు సమస్త యంత్రాంగం కొలువు తీరిన దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యం మన విధాన నిర్ణేతల వైఫల్యాలకు నిదర్శనం. ఈ నెల 1 నుంచి కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై తిరగనివ్వబోమని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఏక్యూఎం) ఉత్తర్వులిచ్చింది. డీజిల్ వాహనాలు పదేళ్లకు మించి తిరుగుతున్నా, పెట్రోల్ వాహనాలు పదిహేనేళ్లకు మించి వినియోగిస్తున్నా వాటికి బంకుల్లో ఇంధన విక్ర యాన్ని కమిషన్ నిషేధించింది. మొదట దీన్ని ఢిల్లీలో అమలుచేసి, దశలవారీగా జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సీఆర్) అంతటికీ విస్తరిస్తామని తెలిపింది. అందుకనుగుణంగా ఈ నెల 1న చర్యలు మొదలయ్యాయి కూడా. తొలిరోజు కాలం చెల్లిన 80 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 450 వాహనాలకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలను నిరాకరించారు. అసలు ఆ బాపతు వాహనాలు బంకుల్లో ప్రవేశించిన క్షణాల్లోనే 'మీది కాలం చెల్లిన వాహనం. ఇక్కడ ఇంధన విక్రయాలు జరపరు' అంటూ మైకులు ఉరమటంతో జనం విస్తుపోయారు. కానీ రెండో రోజుకల్లా నిషేధం నీరుగారింది. కేవలం ఏడంటే ఏడే వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మూడోరోజుకల్లా అదీ లేదు. మొదటి రెండు రోజులూ నిషేధం అమలు చేసినా ఇప్పటికీ చాలామంది వాహన యజమానులకు దానిపై అవగాహన లేదంటే ప్రభుత్వ ప్రచారం ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. నిబంధన అమలును నిలిపేయాలని ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం సీఏక్యూఎంను కోరటంతో అది అంగీకరించింది. వచ్చే నవంబర్ 1 నుంచి ఈ నిషేధం అమలవుతుందని తాజాగా ప్రకటించింది. ఎన్నేళ్ల నుంచి వాహనం వాడుతున్నారో తేల్చటానికి అనువైన డిజిటల్ ఆధారిత కెమెరాలు, సెన్సర్లు, స్పీకర్లు చాలాచోట్ల సరిగా లేవనీ, అందువల్లే ఈ వాయిదా అత్యవసరమనీ సీఏక్యూఎంకు రాసిన లేఖలో ప్రభుత్వం తెలిపింది. ఢిల్లీ కాలుష్యానికి కేవలం కాలం చెల్లిన వాహనాలే కారణమా... కాలుష్యంలో వాటి వాటాయే అధికమా అని ప్రశ్నిస్తున్నవారు లేకపోలేదు. ఆ విచికిత్స మాట అటుంచి, ఏ చట్టమైనా మన దేశంలో ఎలా విఫలమవుతుందో చెప్పటానికి కేవలం ఈ రెండు రోజుల నిషేధమే రుజువు. నిషేధం మొదలయ్యాక పెద్దయెత్తున నిరసనలు పెల్లుబికాయి. ఇక చేసేది లేక ఆదరా బాదరాగా ఢిల్లీ ప్రభుత్వం సీఏక్యూఎంను ఆశ్రయించటం, అది వెంటనే అంగీకరించటం పూర్తయింది. కాలం చెల్లిన వాహనాలను నిలిపేయాలన్నది ఇప్పటి ఆలోచన కాదు. 2018లో సుప్రీంకోర్టే ఒక తీర్పులో ఈ సూచన చేసింది. దాన్ని అమలు చేస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అధికారిక అంచనా ప్రకారం, ఢిల్లీలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య 60 లక్షలు! ఢిల్లీలోని అయిదు ప్రాంతాలు%-% గురుగ్రాం, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతంబుద్ధ నగర్, సోనిపట్‌లలో వాహనాల తాకిడి అధికమని ఆ అంచనా చెబుతోంది. రాజధాని నగరంలో వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ఇంతవరకూ అమలు చేసిన ఏ విధా నమూ విజయవంతమైన దాఖలా కనబడలేదు సరిగదా... మొన్న మార్చిలో విడుదలైన గత ఏడాది ప్రపంచ వాయు కాలుష్య నివేదిక ప్రపంచంలోని కాలుష్య నగరాల్లో ఢిల్లీది రెండో స్థానమని ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన మార్గదర్శకాల ఆధారంగా రూపొందిన ఈ నివేదిక ఢిల్లీ వాతావరణంలో సాధారణ స్థాయికన్నా 21 రెట్లు అధికంగా సూక్ష్మ ధూళి కణాలున్నాయని తేల్చింది. ఇంకా విషాదమేమంటే, అంతకు ముందు ఏడాది కన్నా 2024లో ఈ కాలుష్యం 6 శాతం పెరిగింది. ఢిల్లీలో సాధారణంగా ప్రతి యేటా నవంబర్ నెలకల్లా వాయు కాలుష్యం గురించిన చర్చ మొదలవుతుంది. అప్పటికల్లా శీతగాలుల తాకిడి మొదలై వాతావరణంలో కాలుష్యం నిలకడగా ఉండిపోతుంది. ఈసారి రెండు రోజుల నిషేధం ప్రహసనం వల్ల ముందే ఆ చర్చ ప్రారంభమైంది. ఏ విధానమైనా అమలు చేసేముందు దాని అమలుకు సంబంధించిన మౌలిక సదుపాయా లెలా ఉన్నాయో ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి. ఒక్క మానెసర్ ప్రాంతంలోని ఒక కేంద్రం తప్ప ఢిల్లీ మొత్తంలో ఎక్కడా ప్రామాణికమైన కేంద్రాలు లేవని నిపుణులు చెబుతున్నారు. కేవలం ప్రైవేటు కార్లకే నిబంధనలు వర్తిస్తాయన్నట్టు రవాణా విభాగం ప్రవర్తించింది. ప్రజారవాణా బస్సులు మొదలుకొని వాణిజ్య వాహనాల వరకూ అనేకం ఢిల్లీ కాలుష్యాన్ని అపారంగా పెంచు తున్నాయి. తాజా నిషేధం వాటి జోలికి పోలేదు. ఇక కాలుష్యంలో టూవీలర్‌ల వాటా దాదాపు 25 శాతం. అసలు వాహనం మోడల్‌ని బట్టి దాన్ని కాలం చెల్లిన వాహనంగా వర్గీకరించటం అశాస్త్రీయం. వాహనాన్ని అరుదుగా వాడేవారుండొచ్చు, అతి జాగ్రత్తలు తీసుకునే వారుండొచ్చు. అటువంటివి కాలం చెల్లినవి ఎలా అవుతాయి? వాహనం సాంకేతికంగా తగిన ఫిట్‌నెస్ కలిగివుందా లేదా అనేది చూస్తే వేరుగా వుండేది. అన్నిటికన్నా ముఖ్యం %-% ప్రజారవాణా వ్యవస్థను మెరుగుపర్చటం, నగరంలోని నలు మూలలకూ అన్ని సమయాల్లో విస్తృతంగా బస్సు సదుపాయం కల్పించటం. బస్సు కోసం రోడ్లపై గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకపోతే ఎవరైనా తడిసి మోపెడయ్యే సొంత వాహనం కోసం ఎందుకు ఎగబడతారు? వాహనాలు నానాటికీ పెరుగుతున్నాయంటే అది పాలకుల వైఫల్య పర్యవసానం.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 26 - 07 - 2025

## మీ పాన్ కార్డును ఉపయోగించి ఎవరైనా లోన్ తీసుకున్నారా? ఇలా తెలుసుకోండి.. సింపుల్ ట్రిక్!




మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి.. ఆధార్, పాన్ పత్రాలను దొంగిలించి దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. పాన్, ఆధార్‌లో మీ పేరుతో బ్యాంక్ ఖాతాను తెరిచి రుణం తీసుకోవడం వంటి వివిధ రకాల మోసాలకు పాల్పడవచ్చు. దీని కారణంగా మీరు ఇబ్బందుల్లో పడవచ్చు. లేదా మీ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. మీకు రుణం అవసరమైనప్పుడు, మీరు దానిని పొందకపోవచ్చు. అందువల్ల పాన్, ఆధార్ పత్రాలను దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. అనుమతి లేకుండా ఎవరైనా మీ పాన్‌ను దుర్వినియోగం చేస్తున్నారో లేదో తెలుసుకోవడం ఎలాగో తెలుసుకుందాం.

### మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తూ ఉండండి..

మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం వలన మీ పాన్ కింద నమోదు చేయబడిన అన్ని ఆర్థిక కార్యకలాపాలు వెల్లడి అవుతాయి. మీ పాన్, మీ పేరుతో తెరిచిన బ్యాంక్ ఖాతాలు, రుణాలు, క్రెడిట్ కార్డులు మొదలైన వాటి గురించి మీకు అన్నింటి గురించి సమాచారం లభిస్తుంది. మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం మర్చిపోవద్దు. భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ ఏజెన్సీలు ఉన్నాయి. CIBIL, Experian, Equifax, CRIF eT]jáTT Highmark గుర్తింపు పొందిన క్రెడిట్ బ్యూరోలు. భారతదేశంలో %జ×దీ×రా% అత్యంత విస్తృతంగా ఉపయోగించబడుతున్నప్పటికీ, మీరు పైన పేర్కొన్న నాలుగు నుండి క్రెడిట్ నివేదికను పొందవచ్చు. మీరు ఆ క్రెడిట్ బ్యూరోల అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లి నివేదికను పొందవచ్చు. లేదా PhonePe, Paytm, Google Pay, బ్యాంక్ యాప్‌లు మొదలైన వివిధ ప్లాట్‌ఫామ్‌లలో క్రెడిట్ నివేదికను తనిఖీ చేయవచ్చు. మీ పాన్, మొబైల్ నంబర్ అందించడం ద్వారా మీరు క్రెడిట్ రిపోర్ట్ పొందవచ్చు. మీరు ఒక ఏజెన్సీ నుండి సంవత్సరానికి ఒకసారి ఉచిత రిపోర్ట్ పొందవచ్చు. గమనిక: ఇక్కడ క్రెడిట్ స్కోరు భిన్నంగా ఉంటుంది, క్రెడిట్ నివేదిక భిన్నంగా ఉంటుంది. క్రెడిట్ స్కోరులో 300-900 వరకు స్కోరు మాత్రమే ఉంటుంది. క్రెడిట్ నివేదికలో అన్ని లావాదేవీ వివరాలు ఉంటాయి. మీరు తీసుకున్న రుణాలు, క్రెడిట్ కార్డులు ఏమిటో మీకు తెలుస్తుంది. ఇవి కాకుండా మరేదైనా రుణాలు, క్రెడిట్ కార్డులు రిజిస్టర్ అయ్యాయో లేదో తనిఖీ చేయండి. మీది కాని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ చేయండి. అలాగే, మీ అనుమతి లేకుండా క్రెడిట్ బ్యూరోలకు ఏవైనా విచారణలు జరిగాయో లేదో తనిఖీ చేయండి. వీటిలో ఏవైనా రిజిస్టర్ చేయబడి ఉంటే, మీ పాన్ నంబర్‌ను మరొకరు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.

### మోసగాళ్ళు మీ పేరు మీద రుణం తీసుకుంటే ఏం చేయాలి?

మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి. మీరు ఈ విషయాన్ని క్రెడిట్ బ్యూరోల దృష్టికి కూడా తీసుకురావాలి. మీరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

## పతంజలి ఫుడ్స్ స్టాక్ రికార్డు సృష్టించబోతోందా?




ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా.. సోమవారం పతంజలి ఫుడ్స్ షేర్లలో స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, గత ఒక నెలలో కంపెనీ షేర్లు 20 శాతం పెరిగాయి. ప్రత్యేకత ఏమిటంటే గత వారంలో కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. కంపెనీ బోనస్ షేర్లను ఇస్తామని ప్రకటించినప్పటి నుండి కంపెనీ షేర్లు పెరిగాయి. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే పతంజలి స్టాక్ 52 వారాల రికార్డును సృష్టించగలదా లేదా? ప్రస్తుత షేరు ధర, 52 వారాల రికార్డు గరిష్ట ధర మధ్య కేవలం రూ.70 తేడా మాత్రమే.ద

నిపుణుల అభిప్రాయం ప్రకారం, కంపెనీ త్రైమాసిక ఫలితాలు రాబోతున్నాయి. దీనిలో మెరుగైన గణాంకాలను చూడవచ్చు. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు పెరగవచ్చు.

### ఒక నెలలో 20% పెరుగుదల:

గత ఒక నెలలో పతంజలి ఫుడ్స్ షేర్లు మంచి పెరుగుదలను చూశాయి. డేటా ప్రకారం, ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత ఒక సంవత్సరంలో కంపెనీ పెట్టుబడిదారులకు దాదాపు 21 శాతం రాబడిని ఇచ్చింది.

### ఆ కంపెనీ కొత్త రికార్డు సృష్టిస్తుందా?

ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కంపెనీ స్టాక్ కొత్త రికార్డును సృష్టిస్తుందా? ఎందుకంటే పతంజలి ఫుడ్స్ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయికి చాలా దగ్గరగా కనిపిస్తుంది. డేటాను పరిశీలిస్తే, కంపెనీ 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,030. కంపెనీ స్టాక్ సెప్టెంబర్ 4, 2024న ఈ సంఖ్యను తాకింది. ప్రస్తుత షేరు ధర రికార్డు గరిష్ట స్థాయికి దాదాపు రూ.70 దూరంలో ఉంది. అంటే 52 వారాల రికార్డును బద్దలు కొట్టడానికి కంపెనీ షేర్లు ఇంకా 5 శాతం పెరగాలి.

## దేశంలో అత్యంత చెత్తగా ఉండే రైళ్ల గురించి మీకు తెలుసా..?



ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? ఆర్టీసి బస్సుల్లో ఎంత చెత్తవేసినా, ఎంతలా పాడుచేసిన నిమిషాల్లోనే క్లీన్ చేసుకోవచ్చు. కానీ రైళ్లు ఇలాకాదు.. పదుల సంఖ్యలో బోగీలు ఉంటాయి. ఒకేసారి వేల మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులలో బాధ్యత కొరవడితే రైళ్లన్నీ చెత్తగా మారుతాయి. భారత రైల్వే ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? అనే సందేహం వస్తుంటుంది. మరి అలాంటి మురికి రైళ్లు ఏవో తెలుసుకుందాం.. ఈ రైలు మురికిగా ఉంటుంది. చాలా మంది ప్రయాణికులు దాని పరిశుభ్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023 లో రైల్వేలకు పరిశుభ్రతకు సంబంధించి 61 ఫిర్యాదులు వచ్చాయి. మీరు ఈ రైలులో టికెట్ బుక్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే ఆలోచించడం చాలా ముఖ్యం. ఈ రైలు ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుండి బీహార్‌లోని జోగ్ బాని రైల్వే స్టేషన్ మధ్య రాకపోకలు సాగిస్తుంటుంది.

**సహర్సా అమృత్‌సర్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్:**

బీహార్ పంజాబ్ వంటి ప్రధాన రాష్ట్రాలను కలిపే కీలకమైన రైళ్లలో ఇది ఒకటి. ఈ రైలులో చాలా సౌకర్యాలు లేవు. రైళ్లలో కనీస సదుపాయాలు సైతం ఉండవు. మురికి టాయిలెట్లు, మురికి క్యాబిన్లు వంటివి దర్శనమిస్తుంటాయి. ఈ రైళ్లలో ప్రయాణిస్తుంటే మురికి సీట్లలో కూర్చున్నట్లు ఉంటుంది. ఈ రైలులో ప్రయాణికులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం కనిపిస్తుంటుంది. నాన్ స్టాప్‌గా ప్రయాణించే ఈ రైలులో శుభ్రం చేయడానికి కనీసం సమయం ఉండదు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది.

**మాతా వైష్ణో దేవి-బాంద్రా స్వరాజ్ ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు కూడా మురికి రైళ్ల జాబితాలో చేరింది. ఎందుకంటే ఈ రైలులోని శుభ్రత గురించి చాలా మంది ఫిర్యాదు చేశారు. ముంబై నుంచి జమ్మూకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయానికి రాకపోకలు రైలులో ఎంతో మంది యత్రికులు ప్రయాణిస్తుంటారు.

**ఫిరోజ్‌పూర్-అగర్తలా త్రిపుర సుందరి ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ నుంచి త్రిపురలోని అగర్తల మధ్య నడుస్తుంది. ఈ రైలు కూడా మురికిగా ఉంటుంది. దీనిపై కూడా ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి. ఈ రైలులో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. ఇందులో ప్రయాణిస్తుంటే మునికిలో కూర్చున్నట్లు ఉంటుంది. సీట్లు అన్ని కూడా మురికిగా ఉంటాయి.

**అజ్మీర్ జమ్ము తావి పూజ ఎక్స్ప్రెస్:**

రాజస్థాన్‌లోని అజ్మీర్ నుండి జమ్మూ కాశ్మీర్ లోని జమ్ముతావి వరకు నడిచే ఈ సూపర్ ఫాస్ట్ ట్రైన్ మూడు నాలుగు రాష్ట్రాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పైగా ప్రయాణం చేస్తుంది. ఈ రైలు పూర్తిగా దుర్గంధంగా ఉంటుంది. ఎక్కడ చూసినా అపరిశుభ్రతే దర్శనమిస్తుంది. దుర్వాసన వెదజల్లుతుంది. దేశంలోనే అపరిశుభ్రమైన రైళ్లల్లో ఇది ఒకటి.

## మహిళలకు గుడ్‌న్యూస్.. ఒక్క రోజులోనే భారీగా పతనమైన బంగారం ధర..




ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు.. ఆగకుండా పరుగులు పెడుతున్న బంగారం ధర లక్ష దాటేసింది. అయితే నిన్న తులం బంగారంపై రూ.1040 వరకు పెరిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జూలై 24న మధ్యాహ్నం సమయానికి భారీగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల తులం బంగారం పై ఏకంగా 1360 రూపాయలు తగ్గింది. నిన్న తులం ధర లక్షా 2,330 రూపాయలు ఉండగా, ఈ రోజు లక్షా 970 రూపాయలకు దిగి వచ్చింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 1250 రూపాయలు తగ్గి ప్రస్తుతం 92,550 రూపాయలకు చేరుకుంది. ఇక వెండి విషయానికొస్తే వెయ్యి రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 18 వేల రూపాయలకు చేరుకుంది. అయితే ఇటీవల నుంచి బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇది సాధారణ కుటుంబాలకు పెద్ద తలనొప్పిగా మారింది. పెళ్లిళ్లు, ఇతర వేడుకలకు బంగారం కొనాలంటేనే సామాన్యులకు పెద్ద సవాలుగా మారిపోయింది. అయితే ఇప్పుడు కొంత ఊరట వచ్చింది. అయినా తులం ధర లక్ష రూపాయలకుపైనే ఉంది. గత కొద్ది రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు ఈ రోజు కాస్త తగ్గిపోయాయి.

### ఇప్పట్లో బంగారం కొనడం మంచిదేనా?

మీరు పెళ్లిళ్లు, భవిష్యత్ పెట్టుబడి, ఉంగరాలు, గిఫ్ట్‌లు వంటి విషయాలకు బంగారం కొనాలని ప్లాన్ చేస్తే ప్రస్తుతం ఉన్న ధరలు మంచి అవకాశమే అని చెప్పొచ్చు. ఎందుకంటే ఇవి తాత్కాలిక తగ్గుదలలు కావచ్చు. త్వరలోనే మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు:**

ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు కూడా ఈ ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ఎనర్జీ సెక్టార్లలో ఉపయోగం, ఒక ప్రధాన కారణంగా మారింది.

## రూ.6.29 లక్షలకే 7 సీటర్స్ కారు.. 6 ఎయిర్ బ్యాగ్స్, బిగ్ స్క్రీన్, అత్యంత చౌకైన కారు!








కొత్త ట్రైబర్‌లో కంపెనీ పూర్తిగా తాజా క్యాబిన్ అనుభవాన్ని అందించడానికి అనేక మార్పులు చేసింది. బ్రాండ్ ఈ కారులో కొత్త లోగోతో స్టీరింగ్ వీల్‌తో కొత్త లేఅవుట్‌ను పరిచయం చేస్తోంది. క్యాబిన్‌లో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతు ఇచ్చే 8-అంగుళాల టచ్‌స్క్రీన్.. ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ తన చౌకైన 7-సీట్ల కారు 'రెనాల్ట్ ట్రైబర్' కొత్త ఫేస్‌లిఫ్ట్ మోడల్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. దాదాపు 6 సంవత్సరాల తర్వాత ఈ కాంపాక్ట్ కి ఒక ప్రధాన అప్‌డేట్ లభించింది. గతంలో ఈ కారును చిన్న అప్‌డేట్‌లతో పరిచయం చేస్తోంది. ఆకర్షణీయమైన లుక్స్, అధునాతన లక్షణాలతో కూడిన కొత్త ట్రైబర్ ధరను రూ. 6.29 లక్షల నుండి రూ. 8.64 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య నిర్ణయించారు. ఈ కారును కంపెనీ మొత్తం 4 వేరియంట్లతో మార్కెట్లో విడుదల చేసింది. దీని బేస్ వేరియంట్ ఆథెంటిక్ ధర రూ. 6.29 లక్షలు. ఇందులో కొన్ని ప్రాథమిక ఫీచర్లు ఉన్నాయి. రెండవ వేరియంట్ ఎవల్యూషన్ ధర రూ. 7.24 లక్షలు, మిడ్ వేరియంట్ టెక్నోలో మరికొన్ని ఫీచర్లు అందించింది. దీని ధర రూ. 7.99 లక్షలు. ఇది కాకుండా, టాప్ వేరియంట్ ఎమోషన్ ధర రూ. 8.64 లక్షలు.

### ఈ కారు మునుపటి మోడల్ కంటే ఖరీదైనది:

కొత్త అప్‌డేట్‌లు, ఫీచర్లలో చేసిన మార్పుల తర్వాత కారు ధరలో స్వల్ప పెరుగుదల ఉంది. మునుపటి మోడల్ రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై టాప్ వేరియంట్‌కు రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. అంటే వేరియంట్‌ను బట్టి దీని ధర రూ. 14,000 నుండి రూ. 41,000 వరకు పెరిగింది. రెనాల్ట్ కొత్త ట్రైబర్‌లో అనేక కాస్మెటిక్ మార్పులు, కొత్త ఫీచర్లు ఉన్నాయి. ఇవి ముఖ్యంగా ఏదైనా ఫేస్‌లిఫ్ట్ మోడల్‌లో కనిపిస్తాయి. అందుకే కొత్త రెనాల్ట్ ట్రైబర్ ఎలా ఉందో చూద్దాం.

**అద్భుతమైన డిజైన్:**

రెనాల్ట్ ట్రైబర్ ఫేస్‌లిఫ్ట్ దాని మునుపటి మోడల్‌తో పోలిస్తే పూర్తిగా కొత్త డిజైన్‌తో వస్తుంది. దీనికి కొత్త ఫ్రంట్ ఫేస్ ఉంది. దీనిలో కొత్త ఫీచర్స్ కనిపిస్తాయి. హెడ్‌లైట్‌ల కోసం కొత్త డిజైన్, అదే యూనిట్‌లో అమర్చిన లు వంటివి దీన్ని మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. కంపెనీ ఈ కారును పూర్తిగా కొత్త లోగో, కొత్త ఫ్రంట్ గ్రిల్‌తో పరిచయం చేసింది. ఈ కారు బంపర్ కోసం కొత్త డిజైన్‌ను ఏర్పాటు చేసింది. రెండు వైపులా సిల్వర్ సరౌండింగ్, ఫాగ్ ల్యాంప్‌లతో ఉంటుంది. సైడ్ ప్రొఫైల్ విషయానికి వస్తే ఈ కొత్తగా డిజైన్ చేయబడిన 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, క్రోమ్‌కు బదులుగా గ్లాస్ బ్లాక్ డోర్ హ్యాండిల్స్‌ను పొందుతుంది. వెనుక భాగంలో స్మోక్డ్ టెయిల్-లైట్‌లతో పాటు కొత్త బ్లాక్-అవుట్ ట్రిమ్ జోడించింది. ఇది లెటరింగ్ స్థానంలో కొత్త రెనాల్ట్ డైమండ్ మోటిఫ్‌ను కూడా పొందుతుంది. ఇది ఇప్పుడు టెయిల్‌గేట్ దిగువకు మార్చింది.

**రెనాల్ట్ ట్రైబర్ క్యాబిన్:**

కొత్త ట్రైబర్‌లో కంపెనీ పూర్తిగా తాజా క్యాబిన్ అనుభవాన్ని అందించడానికి అనేక మార్పులు చేసింది. బ్రాండ్ ఈ కారులో కొత్త లోగోతో స్టీరింగ్ వీల్‌తో కొత్త లేఅవుట్‌ను పరిచయం చేస్తోంది. క్యాబిన్‌లో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతు ఇచ్చే 8-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ నలుపు, బూడిద రంగుతో ఉంది.

**6 ఎయిర్‌బ్యాగ్స్:**

ఈ కారులో క్రూయిజ్ కంట్రోల్, ఆటో వైపర్లు, ఆటో హెడ్‌ల్యాంప్‌లు, ఆటో ఫోల్డ్ అవుట్ రియర్ వ్యూ మిర్రర్లు , మరెన్నో ఉన్నాయి. భద్రతా పరంగా స్టాండర్డ్‌గా 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ బ్రేకింగ్ డిస్ట్రిబ్యూషన్ తో యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు మొదలైనవి ఉన్నాయి. ఈ ఫీచర్స్ అన్ని కూడా నాలుగు వేరియంట్లలో అందుబాటులో ఉంటాయి.

**ఇంజిన్, పనితీరు:**

ఈ కారు ఇంజిన్ మెకానిజంలో కంపెనీ ఎటువంటి మార్పులు చేయలేదు. ఈ కారులో మునుపటిలాగే 1-లీటర్, 3-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఈ ఇంజన్ 72 పవర్, 96 % టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇదే ఇంజన్ కిగర్ లో కూడా అందుబాటులో ఉంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా (ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్) తో జత చేసింది.

## ఫోన్‌కు ప్రాణం పోసేందుకు పవర్‌ఫుల్ బ్యాటరీ..

# ధర కేవలం రూ.7699.. అదరగొట్టే ఫీచర్స్!




మార్కెట్లో రోజుకో స్మార్ట్ ఫోన్ విడుదలవుతోంది. తక్కువ ధరల్లోనే ఎక్కువ ఫీచర్స్ ఉండే ఫోన్‌లను పోటాపోటీగా విడుదల అవుతున్నాయి. ఇక రియల్‌మి నుంచి సరికొత్త ఫోన్ కూడా మార్కెట్లో ఉంది. బడ్జెట్ ధరల్లో ఎక్కువ ఫీచర్స్, సన్నని ఫోన్ అందుబాటులో ఉంది.. మీరు రూ.9,000 బడ్జెట్‌లో కొత్త 5% స్మార్ట్‌ఫోన్ కోసం చూస్తున్నట్లయితే ఈ ధర పరిధిలో మీకు ఫోన్ లభిస్తుంది. ఫోన్ ధర తక్కువగా ఉంటే ఫీచర్లు కూడా తక్కువగా ఉంటాయని మీరు అనుకోవచ్చు. కానీ అది నిజం కాదు. ఈ ఫోన్‌కు ప్రాణం పోసేందుకు కంపెనీ శక్తివంతమైన 6300% బ్యాటరీ, రివర్స్ ఛార్జ్ సపోర్ట్, మిలిటరీ గ్రేడ్ స్ట్రాంగ్ బాడీ, ఫీచర్లను అందించింది. ఈ ఫోన్ ధర ఎంత? ఈ ఫోన్ ఏ స్మార్ట్‌ఫోన్‌లతో పోటీ పడుతుందో తెలుసుకుందాం.

### భారతదేశంలో Realme C71 5G ధర:

ఈ ఫోన్‌లో రెండు వేరియంట్‌లు ఉన్నాయి. 4GB/64GB kþ¼'sCÙ, 6GB/128GB. 4GB వేరియంట్ ధర రూ.7699, 6GB వేరియంట్ ధర రూ.8699. ఈ ఫోన్‌ను కంపెనీ వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌ల నుండి కొనుగోలు చేయవచ్చు. ఈ శ్రేణిలోఈ బడ్జెట్ ఫోఞ REDMI A4 5G, Samsung Galaxy F06 5G, POCO C75 5G, LAVA Yuva 5G వంటి ఫోన్‌లతో పోటీపడుతుంది.

**స్క్రీన్:** ఈ సరసమైన ఫోన్ 90%తో 6.74-అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది 568 పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది.

**చిప్‌సెట్:** ఈ హ్యాండ్‌సెట్‌లో యూనిసోక్ 7250 ప్రాసెసర్‌తో వస్తుంది. వేరియంట్ 12% వరకు వర్చువల్ ని అందిస్తుంది. కెమెరా: వెనుక భాగంలో 50% కెమెరా, ముందు భాగంలో 5% సెల్ఫీ సెన్సార్ ఉన్నాయి. ఈ ఫోన్‌లో మీరు క్లియర్ ఫేస్, ఎరేజర్, డ్యూయల్ వ్యూ వీడియో, ప్రో మోడ్ వంటి లక్షణాలను పొందుతారు.

**బ్యాటరీ:** ఫోన్‌కు శక్తినివ్వడానికి 6300%పొాష్త్ర% బ్యాటరీ అందించబడింది. ఇది 45%ఔ% వైర్డు, 6% రివర్స్ ఛార్జ్ సపోర్ట్ వంటి లక్షణాలతో వస్తుంది. ఫోన్ బ్యాటరీ 50 శాతం ఛార్జ్ కావడానికి దాదాపు 36 నిమిషాలు పడుతుంది. ఆపరేటింగ్ సిస్టమ్: ఆండ్రాయిడ్ 15 ఆధారంగా ఈ ఫోన్ పై నడుస్తుంది.



## కింగ్‌డమ్ మూవీ..
## ఏపీలో టికెట్ ధరల పెంపునకు అనుమతి

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ యాక్షన్ చిత్రం కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రం జూలై 31న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాలో విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కనిపించనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ సినిమా టికెట్ రేట్ల పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతులిచ్చింది. సినిమా విడుదల రోజు నుంచి పది రోజుల వరకు ధరలు పెంచుకోవచ్చని ఆదేశాలిచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.75 అదనంగా వసూలు చేసేందుకు అనుమతులు జారీ చేసింది. కాగా.. ఈరోజు రిలీజైన పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లుకు భారీగా ధరలు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# చాలా ఆసక్తిగా ఉన్నా..
## పెళ్లిపై మృణాళ్ ఠాకూర్ కామెంట్స్ వైరల్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ మృణాళ్ ఠాకూర్ ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్ హీరో అడివిశేష్ నటిస్తోన్న డెకాయిట్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు బాలీవుడ్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నటిస్తోన్న సన్ ఆఫ్ సర్దార్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ సుందరి తన వ్యక్తిగత జీవితం గురించి చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏంటీ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసింది పెళ్లి విషయమా.. ఏంటని ఆలోచిస్తున్నారా..? అయితే మీరనుకుంటున్నది నిజమే. కపిల్ శర్మతో చేసిన మృణాళ్ ఠాకూర్ చిట్‌చాట్‌లో ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించింది. తాను పెళ్లి చేసుకోవడం, పిల్లలను కనే విషయంలో చాలా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించింది మృణాళ్ ఠాకూర్. అంతేకాదు తల్లి కావడం తనకు ఎప్పటి నుంచో ఉన్న కల అని కూడా చెప్పుకొచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం పెళ్లికి సంబంధించి ఎలాంటి ప్లాన్ లేదని.. ప్రస్తుతానికి ఫోకస్ అంతా కెరీర్‌పైనే పెట్టానని స్పష్టం చేసింది. ఇక నిజాయితీ తన మనసులో మాట బయటపెట్టిన మృణాళ్ ఠాకూర్‌పై అంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న డెకాయిట్ డిసెంబర్ 25న విడుదల కానుంది. డెకాయిట్ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్‌లో మృణాల్ ఠాకూర్ ఓ చేత్తో స్టీరింగ్ తిప్పుతూ.. మరోచేతిలో పిస్తోల్ పట్టుకొని కనిపిస్తుంది. పక్కనే అడివి శేష్ సిగరెట్ వెలిగిస్తున్నాడు. హీరోహీరోయిన్లిద్దరూ ఏదో మిషన్‌లో పాల్గొంటున్నట్టుగా ఉన్న ఈ పోస్టర్ డెకాయిట్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మృణాళ్ ఠాకూర్ మరో నాలుగు సినిమాలను కూడా లైన్‌లో పెట్టింది.



## బాబాయ్ సినిమాను పట్టించుకోని రామ్ చరణ్!

పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన చిత్రం హరిహర వీరమల్లు. దాదాపు ఐదేళ్లపాటు షూటింగ్ చేసిన ఈ సినిమా ఎట్టకేలకు జూలై 24న థియేటర్లలో విడుదలైంది. ఎప్పటి నుంచి ఈ చిత్రం కోసం నిరీక్షించిన అభిమానులు భారీగానే ఆశలు పెట్టుకున్నారు. బాక్సాఫీస్ బద్దలవుతుందని రిలీజ్‌కు ముందు హల్‌చల్ చేశారు. కానీ తొలి ఆట నుంచే ఊహించని విధంగా ఫ్యాన్స్ నిరాశకు గురయ్యారు. ఉత్సాహంగా థియేటర్‌కు వెళ్లిన అభిమానులు.. బయటికి వచ్చేటప్పుడు మాత్రం ఆ జోష్ కనిపించలేదు. దీంతో తొలిరోజే వీరమల్లుకు పెద్ద షాక్ తగిలినట్లే అర్థమవుతోంది. అయితే హరిహర వీరమల్లు రిలీజ్ కావడంతో మెగా హీరోలంతా పవన్ కల్యాణ్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మెగా హీరోల్లో వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ట్వీట్ చేస్తూ సినిమా సక్సెస్ కావాలంటూ ట్వీట్ చేశారు. వీరితో పాటు పలువురు టాలీవుడ్ తారలు వీరమల్లు చిత్రం రిలీజ్ వేళ మద్దతుగా పోస్టులు పెట్టారు. అయితే మెగా హీరో, చిరంజీవి తనయుడు రామ్ చరణ్ మాత్రం బాబాయ్ సినిమా రిలీజ్‌కు ముందు ఎలాంటి పోస్ట్ చేయలేదు. ట్రైలర్ రిలీజ్ రోజు మాత్రమే పోస్ట్ పెట్టిన చెర్రీ.. హరిహర వీరమల్లు విడుదలకు ముందు ఎలాంటి విషెస్ చెప్పలేదు. దీంతో బాబాయ్ సినిమాకు చెర్రీ పోస్ట్ పెట్టకపోవడంపై నెటిజన్స్ చర్చించుకుంటున్నారు. మరోవైపు పెద్ది సినిమాతో బిజీగా ఉండడం వల్లే కుదరక పోయి ఉండొచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా బాబాయ్ చిత్రానికి మెగా హీరో రామ్ చరణ్ సపోర్ట్ చేయకపోవడం గమనార్హం.

## నాన్న ప్రతిరూపం మా తారకరాముడు..!
## అభిమానుల కళ్లు చెమ్మగిల్లేలా చేస్తున్న వీడియో



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ త్వరలోనే వార్2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి వార్ 2 సినిమాలో నటిస్తున్నారు ఎన్టీఆర్. ఈ సినిమాతో పాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే దేవర 2లోనూ నటిస్తున్నారు ఎన్టీఆర్. కాగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు ఓ వీడియోను సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. ఎన్టీఆర్ తండ్రి హరికృష్ణకు సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో హరికృష్ణను చూసిన నందమూరి ఫ్యాన్స్ అచ్చం ఎన్టీఆర్ లానే ఉన్నారు అంటూ తెగ మురిసిపోతున్నారు. అలాగే కొంతమంది ఎమోషనల్ కామెంట్స్ చేస్తున్నారు.

సోషల్ మీడియాలో హరికృష్ణకు సంబంధించిన ఓ పాత వీడియో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో హరికృష్ణ నవ్వుతూ మీడియాతో మాట్లాడుతూ కనిపించారు. ఈ వీడియాలో హరికృష్ణ.. అచ్చం జూనియర్ ఎన్టీఆర్ లానే ఉన్నారు. దాంతో నందమూరి అభిమానులు ఈ వీడియాను నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. హరన్నను చూస్తుంటే తారక్ అన్నాను చూసినట్టే ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు అభిమానులు. హరికృష్ణ హీరోగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు. హరికృష్ణ ఓ రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన విషయం తెలిసిందే.. 2018, ఆగస్టు 29 న జరిగిన రోడ్డు ప్రమాదంలో హరికృష్ణ కన్నుమూశారు. ఉదయం 4:30గంటలకు హైదరాబాదు నుండి మరో ఇద్దరు వ్యక్తులతో కలసి స్వయంగా కారు నడుపుతూ కావలిలో జరగబోయే ఒక పెళ్ళికి వెళ్తున్న సమయంలో కారు అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదం జరిగినపుడు కారు పలుసార్లు పల్టి కొట్టడం వలన తీవ్రగాయాలలైన హరికృష్ణను నార్కట్‌పల్లి లోని కామినేని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు, అయినా ఫలితం లేకపోయింది.

# స్టార్ నటులు లేకుండా వారం రోజుల్లో రూ.150 కోట్లు..
## బాలీవుడ్‌లో 'సైయారా' సంచలనం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటువంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీమ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332